తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

మంగళవారం జనవరి 6, 2026 | సంపుటి :03 | సంచిక :186 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




## పోలవరం - నల్లమల సాగర్‌పై సుప్రీంలో వాదనలు..



### విచారణ 12కి వాయిదా

దిల్లీ: పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఏపీ ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని తెలంగాణ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచించింది. సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. "ఏపీ ప్రభుత్వం వరద జలాలే వాడుకుంటామని చెబుతోంది. పేజి 2లో

## మచాడో అధ్యక్ష కలకు అడ్డుపడిన 'నోబెల్'..

### ట్రంప్ నిర్ణయానికి కారణమిదేనా..?


2లో

## కవిత కొత్త పార్టీ...జాగృతి..!



» గన్‌పార్క్ వద్ద ప్రకటించిన కవిత...
» రాజకీయాల్లో మార్పు తెచ్చే వేదికగా జాగృతి...
» మీ ఆడ బిడ్డను ఆదరించండి కవిత...

ఎంతో కాలంగా కవిత పార్టీ పెడుతున్నారు.అన్నా ప్రచారం జరిగింది... అది నేటి తో ఆమె మాటల ద్వారానే తేరపడింది...

ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారా? అంటే అవుననే సమాధానం చెప్పారు కవిత. శాసనమండలి నుంచి బయటకు వచ్చిన తరువాత గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు కవిత. కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు.

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి
హైదరాబాద్, జనవరి 5:

ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారా? అంటే అవుననే సమాధానం చెప్పారు కవిత. సోమవారం నాడు శాసనమండలి నుంచి బయటకు వచ్చిన తరువాత గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు కవిత. కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. తన నేతృత్వంలో నడుస్తున్న జాగృతి సంస్థనే కొత్త పార్టీగా అవతరించనుందని కవిత ప్రకటించారు. రాజకీయంగా అందరూ మద్దతు ఇవ్వండని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే పార్టీ విధివిధానాలను ప్రకటిస్తానన్నారు. ఇంటి పార్టీ నుంచి అవమాన భారంతో బయటకు వస్తున్నానని.. గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతామన్నారు. సమస్యలపై పోరాడుతామన్నారు.

**రాజకీయాల్లో మార్పు తెచ్చే వేదికగా జాగృతి**

అవతరిస్తుందన్నారు కవిత.
అంతకుముందు శాసనమండలిలో మాట్లాడిన కవిత కన్నీటిపర్యంతం అయ్యారు. ఇదే తన చివరి ప్రసంగం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఓ వ్యక్తిగా బయటకు వెళు_న్నానని, బలమైన శక్తిగా తిరిగి చట్టసభలకు వస్తానంటూ కవిత చెప్పారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. అయితే, ఎమ్మెల్సీ కవిత తాజా వ్యాఖ్యలతో ఆమె కొత్త పార్టీపై కొన్ని నెలలుగా సాగుతున్న ప్రచారానికి తెరపడింది.

## ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

ఐనవోలు మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. సిఎంను సోమవారం కలిసిన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆహ్వానపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఐనవోలు పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు.





### మంత్రలుతో కలసి బస్సులో సిఎం ప్రయాణం

సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సులో బస్సులో ప్రయాణించారు. శాసనసభ సమావేశాల అనంతరం అసెంబ్లీ నుంచి బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ వరకు మంత్రులతో కలిసి ఆయన బస్సులో ప్రయాణం చేశారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించిన 'ఫులే' సినిమాను మంత్రులు, సీనియర్ నేతలతో కలిసి సీఎం వీక్షించారు.

## మహిళా సాధికారితకు పెద్దపీట



మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి
ఉచిత బస్సుతో మహిళలకు దక్కిన భరోసా
ప్రతి మహిళను సభ్యురాలుగా చేర్చాలన్నదే లక్ష్యం
ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం వడ్డీలేని రుణాలు
అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సీతక్క సమాధానం


### ఆ 17 మంది లొంగిపోతే మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ: డీజీపీ


2లో

### గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

**తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం**

అమరావతి, అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. పేజి 2లో



### కవిత పార్టీ పెట్టడం వల్ల మాకు నష్టమేమీ లేదు: రామచందర్‌రావు


2లో

### "పోలవరం-నల్లమల"ను అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నాం: మంత్రి ఉత్తమ్

2లో

## రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్

- వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగం
- పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల్లో స్పందన అంతంత మాత్రమే
- మండలిలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకు రావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడం కూడా ప్రజలు వెనకడుగు వేయడానికి కారణమవుతోందని చెప్పారు.



### తెలుగువారు అయ్యుండి.. తెలుగు మాట్లాడకపోతే లోపం ఉన్నట్లే: వెంకయ్యనాయుడు



గుంటూరు: రామాయణ కాలంలోనూ తెలుగు భాష ఉందని ఇటీవల కొన్ని ఆధారాలను గుర్తించారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. గుంటూరులో మూడో తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. గొప్పవారంతా తమ మాతృభాషలో చదువుకొనే ఉన్నత స్థానాలకు చేరుకున్నారని వెంకయ్యనాయుడు తెలిపారు. తెలుగు భాష సజీవంగా ఉంచేందుకు ఎంతో మంది కృషి చేశారని కొనియాడారు.
"నన్నయ్య, తిక్కన్న, వేమన, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి, ఉన్నవ లక్ష్మనారాయణ, సురవరం ప్రతాపరెడ్డి, ఎన్టీ రామారావు, రామోజీరావు.. పేజి 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
మంగళవారం జనవరి 6, 2026

# రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్



మొదటి పేజీ తరువాయి

పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బొనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. 'ట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 3,48,462 మంది దరఖాస్తు చేసుకున్నారు. 75 పైచిలుకు ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేశాం. విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు తీసుకు వచ్చాము. 1912 కు ఫోన్ చేస్తే ఎలక్ట్రికల్ అంబులెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తారు. అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ఇస్తున్నాం. గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో ప్రజా బాట నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ఏడాది 56807 బూటఇ పరిధిలో కొత్త కనెక్షన్లు, ఎన్పిడీసీఎల్లో 41 086 కనెక్షన్లు.. మొత్తంగా 97893 కొత్త కనెక్షన్లు ఇచ్చాము. ఈ ఏడాదిలో మరో 20 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాం. రాష్ట్రంలో ట్రాన్స్ ఫార్మర్స్ కొరత లేదు' అని డిప్యూటీ సీఎం చెప్పారు.

## మహిళా సాధికారితకు పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

మహిళా సాధికారతకు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు. మహిళా సాధికారత, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ప్రతి మహిళ ఎస్‌జీహెచ్ సభ్యురాలుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వెల్లడించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి పండు ముదుసలి వరకు మహిళా సంఘం సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 250 ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేశామని తెలంగాణ మంత్రి సీతక్క తెలిపారు. క్యాంటీన్ల నిర్వహణ, పెట్టుబడి కోసం స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు 10 రోజులపాటు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 130 క్యాంటీన్లు చేసినట్లు వివరించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు

ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఇది మహిళలకు భద్రతతో పాటు ఆర్థికంగా ఉపశమనాన్ని కలిగించే కీలక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళల రోజువారీ జీవనాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సీతక్క చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అవసరమైన అవకాశాలు, వనరులు కల్పిస్తూ వారి ఆర్థిక బలాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి వృద్ధ మహిళల వరకు అందరినీ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. ఈ విధంగా మహిళలందరినీ ఒక వ్యవస్థలోకి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగ మహిళల కోసం ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. వీరి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి.. వారికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయితే సోమవారం కూడా బీఆర్ఎస్ సభకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. శాసనసభ, శాసనమండలి సమావేశాలకు హాజరుకావొద్దని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది. సభలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వటంలేదని.. అందుకు నిరసనగా బీఆర్ఎస్ అసెంబ్లీని బహిష్కరించిన విషయం తెలిసిందే.

## కవిత పార్టీ పెట్టడం వల్ల మాకు నష్టమేమీ లేదు: రామచందర్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారుతుందని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. ఎవరైనా పార్టీలు పెట్టుకోవచ్చని అన్నారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని చెప్పారు. ఆమె ఆత్మగౌరవం ఎలా దెబ్బతిందో అది వారి కుటుంబ అంశమని, ఆమె పార్టీ పెట్టడం వల్ల మాకు వచ్చే నష్టం ఏమీ లేదని అన్నారు. ప్రజలు భాజపా వైపు చూస్తున్నారని చెప్పారు.వీబీ జీ రామ్‌ను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని రామ్‌చందర్‌రావు వ్యతిరేకించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎవరికీ మంచి జరగలేదన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. పారదర్శకత లేని స్కీమ్‌లే కాంగ్రెస్ ఉండాలని కోరుకుంటుందని విమర్శించారు.

## "పోలవరం-నల్లమల"ను అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నాం: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పోలవరం-నల్లమల సాగర్‌ను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు చూపిస్తున్న లేఖకు దీనికి సంబంధం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పోలవరం-నల్లమల.. ఇంటర్‌స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ)కు లేఖ రాసినట్టు చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

"మా అభిప్రాయంతో జీఆర్ఎంబీ కూడా సమర్థించింది. పోలవరం-నల్లమల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తోంది. సుప్రీంకోర్టులో వాదనలు బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వికి సూచించాం. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. రిట్ పిటిషన్‌లో కాదు, సూట్ పిటిషన్‌లో రావాలని మాకు సుప్రీంకోర్టు సూచించింది. వచ్చే విచారణకు నేను స్వయంగా హాజరవుతా. ఈ కేసులో స్టే ఇవ్వాలని కోర్టును కోరుతాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగింది. గతంలో ఆగి ఉండే భారాస ప్రభుత్వం ఎందుకు చెప్పలేదు? అతి తెలివితో భారాస తెలంగాణకు భారీ నష్టం చేసింది. పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం తెచ్చారు"అని మంత్రి ఉత్తమ్ అన్నారు.

## గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

మొదటి పేజీ తరువాయి

ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్..

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేశ్ కుమార్ ఆదేశించారు.

## మచాడో అధ్యక్ష కలకు అడ్డుపడిన 'నోబెల్'..

మొదటి పేజీ తరువాయి

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించగానే ప్రతిపక్ష నేత మారియా కొరీనా మచాడో చేసిన ప్రకటన ఆసక్తి కలిగించింది. 'ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తోన్న స్వేచ్ఛ లభించింది. దేశాన్ని తిరిగి నిర్మిస్తాం' అంటూ అధికారం అందుకునేందుకు సిద్ధమనే సంకేతాలు పంపించారామె. కానీ, ఆమె కలలను ట్రంప్ కల్లలు చేశారు. అధ్యక్ష బాధ్యతలను మచాడోకు అప్పగించేందుకు విముఖత వ్యక్తం చేశారు. దేశంలో ఆమెకు సరైన మద్దతు లేదని ట్రంప్ చెప్పినప్పటికీ.. అసలు కారణం మచాడో అందుకున్న 'నోబెల్ బహుమతే' అనే ప్రచారం జరుగుతోంది.దీనిపై వాషింగ్టన్ పోస్ట్ ప్రచురించిన కథనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతేడాది నోబెల్ కమిటీ మచాడోకు శాంతి బహుమతి ప్రకటించిన సంగతి తెలిసిందే. దాన్ని ఆమె అంగీకరించడం ట్రంప్‌నకు కోపం తెప్పించిందని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొంది. "ఆ బహుమతిని స్వీకరించడమే ఆమె చేసిన పాపం. నోబెల్ కమిటీ ప్రకటించగానే ఆమె దాన్ని తిరస్కరించాల్సింది. ఆ పురస్కారానికి ట్రంప్ మాత్రమే అర్హుడని చెప్పాల్సింది. అలా చేసుంటే ఈ రోజు కచ్చితంగా వెనెజువెలా అధ్యక్షురాలు అయ్యేవారు" అని సదరు వర్గాలు చెప్పినట్లు తెలుస్తోంది.మాట వినకుంటే మదురో కంటే ఘోరమైన గతి.. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలికి ట్రంప్ వార్నింగ్

వెనెజువెలా అధ్యక్ష బాధ్యతలను తాత్కాలికంగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే. ఇందుకు అమెరికా కూడా సుముఖత వ్యక్తం చేసింది. "ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వెనెజువెలా బాధ్యతలను వేరేవారికి అప్పగించే ఛాన్స్ తీసుకోం. అది ఆ దేశ ప్రజలకు మంచిది కాదు" అని ట్రంప్ వెల్లడించారు. చమురు పరిశ్రమలోని రిపబ్లికన్లతో, వాల్‌స్ట్రీట్‌తోనూ ఆమెకు మంచి సంబంధాలే ఉన్నట్లు సమాచారం. దీనినిబట్టి వెనెజువెలా అధ్యక్షురాలిగా డెల్సీ కొనసాగే అవకాశం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, మదురో నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ ఆమె చేసిన ప్రకటన అమెరికా అధ్యక్షుడిని అసహనానికి గురిచేసింది. ఈ పరిణామాలతో వెనెజువెలా పాలనపై ట్రంప్ నిర్ణయం ఎలా ఉంటుందోనన్న ఆసక్తి నెలకొంది.

## మన విద్యా విధానం వల్లే తెలుగు భాషకు కష్టాలు: జస్టిస్ ఎన్వీ రమణ

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి చెందిన దేశాలన్నీ వారి భాషలోనే పనులు చేసుకుంటున్నాయి. చైనా, రష్యా, జపాన్, జర్మనీని చూసి అందరూ నేర్చుకోవాలి. ఆంగ్ల భాష వల్లే ఉద్యోగాలు వస్తాయన్న అపోహలు వీడాలి. తెలుగులో చదువుకున్న వారు కూడా ఉన్నతస్థితికి వెళ్లారు. పిల్లలకు మాతృభాషను దూరం చేయొద్దని తల్లిదండ్రులను కోరుతున్నా. ఆంగ్ల భాష వినియోగం పెరిగితే మళ్లీ మనం బానిసలమవుతాం" అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.



## ఓఎన్‌జిసి పైపులైన్‌లో గ్యాస్ లీక్

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్జీసీ సిబ్బంది ఫైర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

## కాళేశ్వరం కట్టినా తాము అడ్డుచెప్పలేదు

మొదటి పేజీ తరువాయి

ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులు ఇచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా

తాను ఏనాడు అడ్డ చెప్పలేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పుకొచ్చారు. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు. నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడు తాను అడ్డుపడలేదని అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు.. సమైక్యత అవసరమని చెప్పుకొచ్చారు. నీటి విషయంతో పాటు ఇతర అంశాల్లో తెలుగువారు కలిసే ఉండాలని సూచించారు. గంగా-కావేరి కలవాలని.. దేశంలో నీటి సమస్య పూర్తిగా తీరాలని.. అదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం కావాలని అన్నారు. గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే ఎప్పుడూ అడ్డుచెప్పలేదని వ్యాఖ్యానించారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో.. తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తెలుగువారు అయ్యుండి.. తెలుగు మాట్లాడకపోతే లోపం ఉన్నట్లే: వెంకయ్యనాయుడు

మొదటి పేజీ తరువాయి

ఇలా చాలా మంది మహనీయులు తెలుగు భాష ఉన్నతి కోసం శ్రమించారు. తెలుగువారు అయ్యుండి తెలుగు మాట్లాడకపోతే ఏదో లోపం ఉన్నట్లే లెక్క. అమ్మ అంటే అంతరాళం నుంచి వస్తుంది. అదే మమ్మీ అంటే నోటి నుంచి మాత్రమే వస్తుంది. మాతృభూమిని, మాతృదేశాన్ని, మాతృమూర్తిని మరచినవారు పరిపూర్ణ మానవుడు కాదు. ఈతరంలో తెలుగు భాష నేర్చుకోవాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషనే మాట్లాడాలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కూడా మాతృభాషలోనే చదువుకున్నారు. మాతృభాషను మరిచిపోతే శ్వాస పోయినట్టే. తెలుగు భాషను కాపాడుకోవాలంటే తెలుగులో మాట్లాడితే చాలు. తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు చేసిన త్యాగాన్ని గుర్తించాలి. ఇతర దేశాల్లో సాంకేతిక విద్య, ఇతర విద్యా కోర్సులు వారి మాతృభాషలోనే ఉంటున్నాయి. మన దేశంలోనూ ప్రధాని మోదీ మాతృభాషలోనే సాంకేతిక కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నారు. స్థానిక ప్రభుత్వాలు కూడా మాతృభాషలోనే ఉత్తర్వులు ఇవ్వాలి. తెలుగు రాష్ట్రాల్లో పరిపాలనా భాషగా తెలుగు అమలు చేయాలి. న్యాయస్థానాల్లో తెలుగు భాషను అమలు చేస్తే చాలా బాగుంటుంది" అని వెంకయ్య నాయుడు తెలిపారు.

## ఆ 17 మంది లొంగిపోతే మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ: డీజీపీ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో తెలంగాణ వాళ్లు 17 మంది ఉన్నారని, వారంతా లొంగిపోతే మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. 17 మందిలో కేంద్ర కమిటీలో నలుగురు, రాష్ట్ర కమిటీలో ఐదుగురు, డివిజన్ కమిటీలో ఆరుగురు, అండర్‌గ్రౌండ్‌లో ఒకరితోపాటు మరొకరు ఉన్నారని వెల్లడించారు. వారిలోఐదుగురు మహిళలున్నట్లు తెలిపారు. 17 మంది మావోయిస్టులపై మొత్తం రూ.2.25 కోట్ల రివార్డు ఉందన్నారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఆపరేషన్ కగార్ గడువులోపే తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రం అవుతుందని చెప్పారు.

## పోలవరం - నల్లమల సాగర్‌పై సుప్రీంలో వాదనలు..

మొదటి పేజీ తరువాయి

కేటాయింపులకు విరుద్ధంగా నీటి వినియోగం సాధ్యపడదు. ఇందుకు సంబంధించి అనేక విషయాలు ముడిపడి ఉంటాయి. విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. ప్రాజెక్టులు అన్నీ ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. పిటిషన్ దాఖలు తర్వాత కేంద్రం కమిటీని నియమించింది" అని సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సీజేఐ సూచించారు.

### అభ్యంతరం ఎందుకు?

ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. "భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటి? నా ఇల్లు - నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి? నా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన. ఎక్కడా.. ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు" అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా సీజేఐ సూచించారు.

## హరీష్ నను ఓడించారు కవిత...



**భావోద్వేగానికి గురై న కవిత...**
పెద్దల సభలో కవిత కన్నీళ్ళు పెడుతూ అందరిచే కన్నీళ్ళు పెట్టించింది..వాస్తవాలు ప్రజలకు తెలియాలి అన్న ప్రయత్నం లో గొంతు మూగబోయింది.తనను తాను కంట్రోల్ చేసుకుంటూనే తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పే ప్రయత్నం చేసింది.పెద్దల సభలో తనతో ప్రయాణం చేసిన నాయకులు. ఉండటం తో మరింత భావోద్వేగానికి గురవడం కనిపించింది.కవిత ఇన్ని రోజులుగా చెపుతున్న విషయాలు తప్పు అని బి ఆర్ ఎస్ భజన బ్యాచ్ నోరువిప్పకపోవడం విచిత్రం.ప్రతి దానికి తొడలు కొట్టే కేటీఆర్ , హరీష్ రావు లు కవిత ఆరోపణలకు సమాధానం చెప్పకుండా తమ భజన బ్యాచ్ తో కవిత ను వ్యక్తిగతం గా దూషించడం చూస్తుంటే వాళ్ళ మైండ్ గేమ్ కవిత ను మానసికం గా దెబ్బ తియ్యడం తో లో0గతీసుకోవాలని చూస్తున్నట్లు గా ఉంది...ఈ రోజు కవిత మానసిక స్థితి చూస్తే త్వరలోనే బి ఆర్ ఎస్ బండారం మొత్తం బయట పెట్టడానికే సిద్ధమైనట్లు తెలుస్తుంది.కవిత తన కుటుంబ సభ్యులను విబేదించడం రాజకీయ డ్రామా గా కొందరు చెపుతున్న కవిత తన కుటుంభం మీద చేస్తున్న పోరాటం మాత్రం వాస్తవం.తనకు జరిగిన అన్యాయానికి పోరాట0 కు జనం నుండి సానుభూతి తప్పక వస్తుంది..జనానికి వాస్తవాలు ఇప్పుడిప్పుడే తెలుస్తున్నాయి.10 ఏళ్ళ పాలన లో జరిగిన దోపిడి.. తెలంగాణ పేరుతో ఎవరు దోచుకున్నారు,ఎవరికి అన్యాయం జరిగింది అన్న విషయం కవిత వాస్తవాలు బయట పెట్టడం హరీష్ కు మింగుడు పడని విషయం...ఇది ఇలానే కొనసాగితే హరీష్ బి ఆర్ ఎస్ నుండి బీజేపీ లోకి దూకడానికి ఎక్కువ సమయం పట్టక పోవచ్చు.

## నరేగా నిధులతో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/కుతుకులూరు):**
ప్రస్తుత ఉపాధి హామీ పథకంలో ఎటువంటి లోపాలు లేకుండా చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకు వచ్చిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.సోమవారం అనపర్తి మండలం కుతుకులూరు లో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ఘర్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి పాల్గొని మాట్లాడుతూ గతంలో ప్రతి వేతనదారుడికి వంద పని దినాలు కల్పిస్తే ప్రస్తుతం 125 రోజులకు పెంచనున్నట్లు తెలిపారు. నరేగా తో రైతులకు ఇబ్బందులు లేకుండా వ్యవసాయ సీజన్ లో 60 రోజులు పని దినాలు చెప్పకూడదని కొత్త చట్టంలో మార్పులు చేసినట్టు ఎమ్మెల్యే చెప్పారు. నరేగా నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్టు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు,అనపర్తి సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను),సర్పంచ్ గొల్లు హేమ తులసి, ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాపు వర్గానికి గుర్తింపు కల్పించిన మాజీ ఎమ్మెల్యే : లంక చంద్రన్న

**తెలుగు వెలుగు తూ గో జిల్లా ప్రతినిధి(అనపర్తి/రంగంపేట):**
రంగంపేట మండలంలో టిడిపి హయాంలో ఎప్పుడు కాపు సామాజిక వర్గానికి జడ్పిటిసి పదవి దక్కలేదని అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కాపు వర్గానికి విశేష ప్రాధాన్యత ఇచ్చి రెండుసార్లు జడ్పిటిసి పదవి కేటాయించిన ఘనత ఆయనకే దక్కుతుందని జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు లంక చంద్రన్న తెలిపారు. సోమవారం లంక చంద్రన్న మాట్లాడుతూ రంగంపేట మండలం సుభద్రంపేట, నల్లమిల్లి గ్రామాల్లో వంగవీటి మోహన్ రంగ వర్ధంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాజకీయం జోడించడం తగదని అన్నారు. పార్టీలకతీతంగా ప్రముఖులను ఆహ్వానించడం జరిగిందని అయితే ఎమ్మెల్యే అవమానం జరిగిందంటూ రాజకీయ విమర్శలు చేయడం సరి కాదని అన్నారు. టిడిపి పాలనలో ఒక్కసారి కూడా కాపులకు సరైన గుర్తింపు లభించలేదని లంక చంద్రన్న ఆరోపించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, మండల వైస్ ప్రెసిడెంట్ మట్టా శ్రీను, జీవకోడిని సంఘం డైరెక్టర్ వి ఎస్ ఎన్, జడ్పీ కో ఆప్షన్ సభ్యునిగా తనను నియమించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, మట్టా శ్రీను, పేపకాయల మణికంఠ, తోట వెంకటేశ్వరరావు, చెక్కపల్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## దివ్యాంగు పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ




**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
రైజింగ్ హాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి భవిత సెంటర్లో దివ్యాంగ పిల్లలకు వివిధ ఆహార పదార్థాలు, పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. సోమవారం అనపర్తి కి చెందిన సత్తి గంగిరెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా దివ్యాంగ పిల్లలకు ఆహార పదార్థాలు, పుస్తకాలు స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి, మాస్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించని వాహనదారులకు అవగాహన



**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
ప్రతి ప్రాణం ఎంతో విలువైందని ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తలకు రక్షణ కవచం హెల్మెట్ అని ఎస్ ఐ శ్రీను నాయక్ తెలిపారు.సోమవారం దేవి చౌక్ సెంటర్లో తనిఖీ నిర్వహించి హెల్మెట్ ధరించని, నెంబర్ ప్లేట్లు లేని వాహనదారులకు ఎస్ఐ శ్రీ నాయక్, ట్రైనీ ఎస్ఐ సుజాత అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోవడం, నెంబర్ ప్లేట్ లేకపోవడం చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ శ్రీను నాయక్ హెచ్చరించారు.

# మహా కమిషనరేట్‌గా హైదరాబాద్

- హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ స్వరూపం మారిపోయింది.
- గతం కన్నా ఎక్కువ పరిధికి సిటీ పోలీసింగ్ విస్తరించింది.
- జీహెచ్ఎంసీ పునర్ వ్యవస్థీకరించిన నేపథ్యంలో పోలీసింగ్‌కు అనుకూలంగా ఉండేలా
- హైదరాబాద్‌లో నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేస్తూ హెూం సెక్రటరీ సీవీ ఆనంద్ నోటిఫికేషన్ జారీ
- ఇంతకుముందున్న హైదరాబాద్, సైబరాబాద్ పేర్లు అలాగే ఉంచి రాచకొండ పేరును మల్కాజిగిరిగా మార్చి, ఫ్యూచర్‌సిటీ పేరుతో కొత్త కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు.



**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
మహా కమిషనరేట్‌గా హైదరాబాద్ 72 పీఎస్‌లతో ఏర్పాటు మూడు కమిషనరేట్ల నుంచి కొత్తగా సిటీ పరిధిలోకి..శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు హైదరాబాద్‌లోనే..జోన్ల పేర్లు మార్పు.. కొత్త పీఎస్‌లతో కూర్పు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం సిటీబ్యూరో, డిసెంబర్ 31(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ స్వరూపం మారిపోయింది. గతం కన్నా ఎక్కువ పరిధికి సిటీ పోలీసింగ్ విస్తరించింది. జీహెచ్ఎంసీ పునర్ వ్యవస్థీకరించిన నేపథ్యంలో పోలీసింగ్‌కు అనుకూలంగా ఉండేలా హైదరాబాద్‌లో నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేస్తూ హెూం సెక్రటరీ సీవీ ఆనంద్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇంతకుముందున్న హైదరాబాద్, సైబరాబాద్ పేర్లు అలాగే ఉంచి రాచకొండ పేరును మల్కాజిగిరిగా మార్చి, ఫ్యూచర్‌సిటీ పేరుతో కొత్త కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు.హైదరాబాద్ చరిత్ర పుస్తకాలు
హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్లు , వాటి పరిధి, అందులోకి వచ్చే జోన్లు, డివిజన్లు, పోలీస్‌స్టేషన్ల వివరాలను ఈ నోటిఫికేషన్లలో పేర్కొన్నారు. హైదరాబాద్ సిటీలో ఉన్న జోన్ల పేర్లను మార్చారు. ఇంతకుముందు సీవీ ఆనంద్ హయాంలో సౌత్, ఈస్ట్, వెస్ట్, సెంట్రల్, నార్త్, సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్, ఈమేరకు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ స్వరూపం పూర్తిగా మారిపోయి అతిపెద్ద పోలీస్ కమిషనరేట్‌గా రూపొందింది. ప్రస్తుతం ఉన్న సీపీ సజ్జనార్ మరోసారి అధికారికంగా కొత్త కమిషనరేట్‌కు సిపిగా బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కొన్ని పీఎస్‌ల పరిధి పెంచడంతో పాటు మరికొన్ని ప్రాంతాలను ఆయా పీఎస్‌ల పరిధి నుంచి తొలగించి మరో కమిషనరేట్‌కు కలిపారు. ఇదంతా పోలీసింగ్ సక్రమంగా జరగడానికేనంటూ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

**శంషాబాద్ వరకు సిటీ కమిషనరేట్..!**
కొత్తగా చేర్చిన ప్రాంతాలతో సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధి శంషాబాద్ వరకు పెరిగింది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 7 జోన్లు, 26 డివిజన్లు, 72 పోలీస్‌స్టేషన్లను ఏర్పాటు చేశారు. గతంలో హైదరాబాద్ సిటీ కమిషనరేట్‌లోని నార్త్‌జోన్‌లో ఉన్న బేగంపేట, గోపాలపురం, బోయిన్‌పల్లి, తుకారాంగేట్, మారేడ్‌పల్లి, బొల్లారం, తిరుమలగిరి, కారా?నా పిఎస్..మొత్తం 8 పోలీస్ స్టేషన్లను మల్కాజిగిరి కమిషనరేట్‌లో కలుపుతూ హెూం సెక్రటరీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు సిటీ కమిషనరేట్‌లోకి సైబరాబాద్ కమిషనరేట్‌నుంచి 5 పీఎస్‌లు, పాత రాచకొండ ప్రస్తుత మల్కాజిగిరి కమిషనరేట్ నుంచి 4 పీఎస్‌లు చేర్చారు.
పాత జోన్ల స్థానంలో కొన్ని మార్పులు చేసి కొత్తగా ఏడు జోన్లను,చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్1,2, సికింద్రాబాద్, రాజేంద్రనగర్, శంషాబాద్ పేర్లతో ఏర్పాటు చేశారు. నోటిఫికేషన్ ప్రకారం సౌత్‌జోన్, సౌత్‌ఈస్ట్ జోన్లను కలిపి చార్మినార్ జోన్‌గా చేసి అందులో 15 పీఎస్‌లు, ఇప్పటివరకు సౌత్‌వెస్ట్ మొత్తం పీఎస్‌లతో పాటు సెంట్రల్, వెస్ట్, ఈస్ట్‌జోన్లలో ఒక్కొక్క పీఎస్‌లు కలిపి గోల్కొండ జోన్‌గా 14 పోలీస్‌స్టేషన్లు, వెస్ట్‌జోన్‌లోని కొన్ని పిఎస్‌లతోపాటు సైబరాబాద్‌లోని సనత్‌నగర్ పీఎస్ కలిపి ఖైరతాబాద్ 1 జోన్‌గా 7 పోలీస్‌స్టేషన్లు, సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్లు కలిపి 8 పీఎస్‌లతో ఖైరతాబాద్ 2 జోన్, హైదరాబాద్ కమిషనరేట్‌లోని సౌత్‌ఈస్ట్, సౌత్ జోన్లతో పాటు రాజేంద్రనగర్ జోన్‌లోని పీఎస్‌లు కలిపి మొత్తం 10 పీఎస్‌లతో రాజేంద్రనగర్ జోన్‌ను ఏర్పాటు చేశారు.హైదరాబాద్ చరిత్ర పుస్తకాలు

**14 పీఎస్‌లతో కొత్తగా..**
సెంట్రల్ ఈస్ట్, నార్త్‌జోన్లలోని 14 పీఎస్‌లతో కొత్తగా సికింద్రాబాద్ జోన్ ఏర్పాటు చేయగా,రాచకొండలో నాలుగు, సైబరాబాద్‌లో ఒక పీఎస్ కలిపి ఐదు పీఎస్‌లతో శంషాబాద్ జోన్‌ను ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. మీర్‌పేట పీఎస్‌లో భాగంగా ఉన్న బడంగ్‌పేట ప్రాంతాన్ని ఒక కొత్త పిఎస్‌గా రూపొందిస్తూ బడంగ్‌పేట పేరుతో కొత్త పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. పటేల్‌నగర్ వార్డును అంబర్‌పేట పీఎస్‌లో, తుకారాంగేట్ పీఎస్ పరిధిలో ఉన్న అడ్డగుట్ట, లాలాపేట వార్డును లాలాగూడ పీఎస్‌లో కలపగా,ఎర్రగడ్డ, బీకే గూడ, సనత్‌నగర్ ప్రాంతాలను సనత్‌నగర్ పీఎస్‌లో , బేగంపేట వార్డు నుంచి ఎయిర్‌పోర్ట్ కంటోన్మెంట్ వరకు పంజాగుట్ట పీఎస్‌లో , గోపాలపురం పీఎస్ పరిధిలోని మెట్టుగూడ వార్డును చిలకలగూడ పీకు కలిపారు. ఓయూ పీఎస్ లిమిట్స్‌లో ఉన్న హబ్సిగూడ పరిధిని ఓయూనుంచి తొలగించారు.

## అలంకరణల మేళవింపే ముగ్గులు....రామస్వామి యాదవ్







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**
మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శనివారం రాజీవ్ స్వగృహ, హుడా కాలనీ, సురక్ష ఎన్లేవ్ లలో మహళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ c పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులుc అని అన్నారు. c ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాముc అని అన్నారు. c ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారుc అని అన్నారు. ఈ పోటీలలో దేవారెడ్డి విజయలక్ష్మ వాణిసాంబశివరావు విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో 40 ం 20 ం 15 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు శ్రీమతులు విజయలక్ష్మ, సుశీల, నాగలక్ష్మ, సత్యవాణి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రవి, విజయేందర్ రెడ్డి, బాలరాజు, వెంకటేశ్వర్లు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, శివమామరెడ్డి, పాలం శ్రీను, రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ అందమైన ప్రపంచాన్ని చూడాలంటే కళ్ళను కాపాడుకోవాల్సిందే...

**- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మనిషికి ఉన్న అవయవాల్లో అత్యంత సున్నితమైనది, ప్రధానమైనవి నేత్రాలే వీటి పట్ల నిర్లక్ష్యం వహించొద్దనీ పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సూచించారు.
బాబాజీ నేత్రాలయ హాస్పిటల్ సౌజన్యంతో కాంగ్రెస్ యువ నాయకులు కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ గణేశ్ ఆలయం దగ్గర ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కంటి పరీక్ష చేయించుకున్నారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న వారికీ సత్యం శ్రీరంగం చేతుల మీదుగా అద్దాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం మనిషికి ఉన్న అవయవాల్లో అత్యంత సున్నిత మైనది, ప్రధానమైనవి నేత్రాలే వీటి పట్ల నిర్లక్ష్యంగా ఉంటే జీవితం చీకటి మయమే అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు ముదిరాజ్, గంధం రాజు, వరహాల స్వామి, హమీద్, రమాదేవి, గుండా జ్యోతి, దినేష్ కొప్పిశెట్టి, నరేష్ ముదిరాజ్, శేఖర్ గజానంద్, మహేష్ ముదిరాజ్, అరుణ్ గౌడ్, అరుణ్ పిళ్లై, నవీద్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున హాజరైనారు.

# వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల పై బీజేపీ మీడియా సమావేశం

**- జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. మాధవి**



**తెలుగు వెలుగు వికారాబాద్ ప్రతినిధి, జనవరి,5**
మున్సిపల్ ఎన్నికలలో పార్టీ విధి విధానాలపై తేది: 6.1.2026 ఉదయం 11 గంటలకు అమ్మ ల్యాబ్ వికారాబాద్ నందు నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపల్లి మాధవి ప్రకటించారు. వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల అంశము, వికారాబాద్ మున్సిపల్ సమస్యలపై విస్తృతమైన సమావేశం అనంతరం,విలేకరుల సమావేశం నిర్వహించడము జరుగుతుందని ఆమె తెలిపారు. బీజేపీ జిల్లా కమిటీ, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పరిగి, కొడంగల్, తాండూర్, వికారాబాద్ మున్సిపల్ పట్టణాలకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు విధిగా పాల్గొనాలని కోరారు. విలేకరుల సమావేశమునకు ప్రింట్ ఱ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరు కావాల్సిందిగా మనవి ఒక ప్రకటనలో ఆమె విజ్ఞప్తి చేశారు. వేదిక: అమ్మ ల్యాబ్, మొదటి అంతస్తు. బస్టాండ్ రోడ్ వికారాబాద్.నందు మంగళవారం ఉదయం 11 గంటలకు పాల్గొనాలని కోరారు.

# నాటి మాట. మా ఊళ్లో ఆకాశవాణి, వార్తలు చదువుతున్నది.. నేను సైతం...అమరయ్య

ఇదెప్పుడో 1970,80ల నాటి మాట. మా ఊళ్లో ఏ ఇద్దరి ముగ్గురికో రేడియో ఉన్నకాలమది. ఓ నాలుగైదు మైళ్లు నడిచి స్కూలుకు పోయేటపుడో , తిరిగొచ్చేటపుడో .. మేమందరం మామా అనిపిలిచే ఓ పెద్దాయన సుంకర రాఘవరెడ్డి గారి ఇంటి కిటికీకి సులకతాడుతో కట్టిన ఎవరెడీ బ్యాటరీలతో మోగే ఓ రేడియోలో... సంస్కృతంలో ఇది వార్తాహ్ ("ఇయంతి వార్తాః") అనడంతోనే ‹ఆకాశవాణి. వార్తలు చదువుతున్నది కందుకూరి సూర్యనారాయణ› అనే గంభీరమైన గొంతు వినపడేది.

ఆ వార్తలేమో గాని ఈ కంఠం నాకెందుకో గుర్తుండిపోయింది. బహుశా కందుకూరంటే మా జిల్లా (ప్రకాశం) అనో, అద్దంకి మన్నార్ లో అద్దంకి మా తాలుకా అనో.. ఏమో!? ఇక్కడ కట్ చేస్తే..

**హైదరాబాద్, జనవరి 4, 2026.**

నాంపల్లి, తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం.. ఆకాశవాణి న్యూస్ రీడర్ గద్దె దుర్గారావు పదవీ విరమణ సభ పేరిట జరుగుతున్న ఆకాశవాణి న్యూస్ రీడర్ల ఆత్మీయ సమ్మేళం.. భోజనానికింకా టైమ్ ఉండడం వల్ల హాలింకా కిటకిటలాడడం లేదు.



నేనే ఃలేట్ లతీఫ్ఃని గనక వేదికపైన కందుకూరి సూర్యనారాయణ ఎవరో, ఎలా ఉంటాడో నా కళ్లు వెతికాయి!

ఇంతలో, విశిష్ట అతిథి, రేడియోతో బోలెడంత అనుబంధం పెనవేసుకున్న పెద్దాయన ఐఐఎస్ వేణుధర్ రెడ్డి.. కందుకూరికి 85 ఏళ్లు దాటాయని, ఈ వయసులోనూ ఢిల్లీ నుంచి వచ్చారని, కచ్చితంగా సెంచరీ కొడతారని నాలుగు మంచిమాటలు చెబుతూనే ఈవాళ ఃఆల్ ఇండియా రేడియోః పేరు మాసిపోవడానికి కారణమైన వారినీ నాలుగు మాటలనేసి పక్కకు తప్పుకున్నారు. ఃప్రసార భారతిః వచ్చి ఈ ఃఆకాశవాణిఃకి ఏ గతి పట్టించిందో ఆయన మూడు ముక్కల్లో తేల్చేశారు. నాటి పర్వతనేని ఉపేంద్ర మొదలు ఎస్. జైపాల్ రెడ్డి వరకు ఎవరెవరి పేర్లో ఆయన ప్రసంగంలో దొర్లాయి.

అప్పటికి నిలయంలో సమయం 11గంటల 44 నిమిషాల 45 సెకన్లు, ఇప్పుడు కందుకూరి వారు



వార్తలు చదువుతారు అని ఓ యువ గొంతుక నిర్మల్ పక్కకు జరగడంతో ఈయన (కందుకూరి) మైకు ముందుకొచ్చారు.

చేతిలో ఏ కర్రో, కటారో, చంకకో సంచో, మూతికో ముసుగో ఉంటదేమోననుకుంటే ఆయనో ఃయంగ్ టర్క్ః లాగా మైకు ముందుకొచ్చారు. అంతా ఢిల్లీ స్టైలే. టక్కు, ఆ పైన పెటీకోటు. గొంతులో కనీస ముసలి తోట్రుపాటూ లేదు. ఆయన ముచ్చట ముగుస్తున్న దశలో సభికుల్లో ఎవరో లేచి ఆనాటి స్టైల్ మళ్లీ ఓసారి వినిపించరూ అనడిగారు.. ఃఇప్పుడిది ముసలి గొంతు.. మీరు వినలేరంటూనేః ‹ఆకాశవాణి. వార్తలు చదువుతున్నది కందుకూరి సూర్యనారాయణ› అనడంతో హాలు హాలంతా చప్పట్లతో మార్మోగిపోయింది. అప్పుడనిపించింది ఈ మనిషితో ఓ ఫోటో దిగితే బాగుండని.. ఆ ముచ్చట తీర్చాడు నా సహచరుడు టిఎస్ఎన్ మూర్తి ఇలా.

ఇలాంటి సభల్లో ఏమేమి జరుగుతాయో అందరికీ తెలిసిందే.. సన్మానాలు, సత్కారాలు, శాలువలు, పూలు, పళ్లు, మెచ్చుకోళ్లు సరేసరి. రొట్టోడు రొట్టెకి తుంపోడు తుంపుకి ఏడ్చినట్టు.. వాళ్లందరూ ఆ పనిలో బిజీగా ఉంటే నా ధ్యాసంతా గద్దె దుర్గారావు రాసిన ఃవార్తా ప్రస్థానంః పుస్తకాన్ని ఎలా కొట్టేయాలా అనుకుంటుండగా– ఉషారాణి వచ్చి పుస్తకమా, అదిగో అది తీస్కోండని ఓ టేబుల్ వైపు చూపడంతో వెతకబోయిన తీగె కాలికి దొరికినట్టయింది. మూడో కంటికి తెలియకుండా దాన్ని బ్యాగులో పడేసుకుని ఇంత తిండి తిని సిటీబస్ ఎక్కి వెనక్కి వాలితే.. ఎన్నెన్ని జ్ఞాపకాలో.. ఎందరెందరో అందరికీ వందనాలు..

గత పాతికేళ్లలో అనేకసార్లు కలిసినా– రామ్మోహన్ నాయుడున్నాడు క్యాజువల్ న్యూస్ రీడర్ అని తెలియదు. ఃనువ్వు మా ఫైర్ బ్రాండ్ అమరయ్యవేనాః అని అడిగిన సహృదయుడు, ఃఆంధ్రప్రభః మాజీ న్యూస్ ఎడిటర్ సీహెచ్ పద్మనాభస్వామి క్యాజువల్ ట్రాన్స్‌లేటరని, సీనియర్ జర్నలిస్టు నందిరాజు రాధాకృష్ణ క్యాజువల్ ట్రాన్స్‌లేటర్ కమ్ రిపోర్టర్ అని ఎరగను. ఇలా ఎంతో మంది లబ్ధప్రతిష్టులైన జర్నలిస్టులు– న్యూస్ రీడర్లుగా, ట్రాన్స్‌లేటర్లుగా, కాపీ ఎడిటర్లుగా, రిపోర్టర్లుగా పని చేసిన వార్ని కొన్నేళ్ళ తర్వాత ఒకేచోట కలవడం మధురానుభూతి. ఎఫ్.ఎం. న్యూస్ ని ప్రారంభించిన తొలిరోజులు సుడులు తిరిగాయి.

ఃఆల్ ఇండియా రేడియోః ఇచ్చే రూ.150 కోసం (ఇప్పుడు పెరిగిందనుకుంటా) తెల్లవారుజామున 4 గంటలకు లేచి చలిలో, వానలో, ఎండలో, రద్దీలో పడి లేస్తూ ఉరుకులు పరుగులు పెడుతూ వచ్చిన రోజులు గుర్తుకొచ్చాయి. అర్ధరాత్రి దాకా పత్రికల్లో పని చేసినా వచ్చే జీతాలు చాలక.. వేడి నీళ్లకు చన్నీళ్లు తోడన్నట్టుగా గుట్టుచప్పుడు కాకుండా ఃఆకాశవాణిఃకి వచ్చి నాలాగా నాలుగు వార్తలు రాసిన, రాస్తున్న వారు ఎందరో, మరెందరో...

అయినా ఃమీరు క్యాజువల్స్ః అన్న సర్కారీ రీడర్లూ ఉన్నారు. ప్రభుత్వ రీడర్లు అయినా వాళ్లూ మనుషులే కనుక వాళ్ల కోపతాపాలకు ఇబ్బందులు పడ్డ క్యాజువల్సూ ఉన్నారు. ఈ విషయాలన్నీ దుర్గారావు పుస్తకంలో ఉంటాయో లేవో చూడాలి. దానికన్నా ముందు అసలు నా పేరు ఉందో లేదో వెతుక్కోవాలి. ఇవన్నీ ఎలా ఉన్నా పాత, కొత్త మిత్రులందర్నీ ఓచోట జమ చేసిన నిర్వాహకుల కృషి గొప్పది. అందుకు ధన్యవాదాలు. కృతజ్ఞతలు.

ఈ ప్రసారాలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఇదే అలవరసలపై తిరిగి మళ్లెప్పుడైనా కలుద్దాం..

## తాను చదువుతున్న స్కూల్లో తన కూతురి జన్మదిన వేడుకలు చేసుకోవడం ఆనందంగా ఉన్నది

**తెలుగు వెలుగు జనవరి 5**

శ్రీమతి & శ్రీ.వర్త్య కవిత వరప్రసాద్ నాయక్ ( హావల్దార్ అఅ ఆర్మీ) దంపతుల ముద్దుల తనయ వేదశ్రీ 3వ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మోకిల తాండలో తన కూతురి యొక్క జన్మదిన వేడుకలను పాఠశాలలోని విద్యార్థుల మధ్య తన కుటుంబీకులు మరియు ఆత్మీయులతో కలిసి జరుపుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా వర్త్య వరప్రసాద్ నాయక్ మాట్లాడుతూ తాను విద్యాబుద్ధులు నేర్చుకున్న మోకిల తాండ పాఠశాల అంటే నాకెంతో ఇష్టమని అందుకోసమే నేనెప్పుడూ కూడా ఉద్యోగం నుంచి తాండాకు వచ్చిన ప్రతిసారి పాఠశాలకు



వచ్చి వెళ్ళనిదే నా మనసు ఊరుకోదని అలాగే గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలల్లో యువకులందరితో కలిసి దాదాపు 200 మొక్కల వరకు నాటానని ఆ మొక్కల్ని చూడడానికి వచ్చినప్పుడు నాకెంతో ఆనందం కలుగుతుందన్నారు. అందుకోసమే మా ఇంట్లో ఏ కార్యం జరిగినా తప్పకుండా పాఠశాలలోనే జరుపుకునే విధంగా కార్యక్రమం తీసుకోవడం మాకెంతో ఆనందం ఇస్తుందని అన్నారు. ఇలా పాఠశాల యొక్క రుణం తీర్చుకోవడం మా అదృష్టమని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.రాములు, ఉపాధ్యాయులు శివకుమార్, భక్తప్ప అంగన్వాడి ఉపాధ్యాయురాలు మల్లేశ్వరి మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. విద్యార్థులందరికీ కేకు మరియు పండ్లు ఫలహారాలను వారి కుటుంబంచే అందించడం జరిగింది

## కుత్బుల్లాపూర్ ట్రస్మా నూతన కమిటీ ఎన్నిక

### – అభినందించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి

**తెలుగు వెలుగు కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**

తెలంగాణ రాష్ట్రంలో రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి తెలిపారు. ఆదివారం కుత్బుల్లాపూర్ మండలం పరిధి (పూర్ణిమ భవన్) లో ఏర్పాటు చేసిన ట్రస్మా మండల సర్వసభ్య సమావేశం ఎన్నికల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా కొలువుదీరిన కుత్బుల్లాపూర్ మండల నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. జే నాగరాజ్ గౌడ్ ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎలక్షన్ కమిషనర్ గా నిర్వహించిన ఎన్నికలో నలుగురు సభ్యులు అధ్యక్ష పదవికి నామినేషన్ సమర్పించగా ప్రధాన కార్యదర్శిగా ఒకరు, ఆర్థిక కార్యదర్శిగా ఇద్దరు నామినేషన్ సమర్పించారు. దీనికి పెద్దలందరూ సమక్షంలో ఎన్నిక ఓటింగ్ కాకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కొరకు పోటీలో నిలిచిన



నలుగురు అధ్యక్షులలో ముగ్గురు గౌరవంగా పెద్దలపై ఉన్న గౌరవంతో ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించి అధ్యక్షులుగా జీ తిరుపతిరెడ్డిని , ప్రధాన కార్యదర్శిగా కె నర్సిరెడ్డిని, కోశాధికారిగా డాక్టర్ టీ పవన్ కుమార్ ల ఏకగ్రీవ ఎన్నికకు సహకరించి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికలకు సహకరించిన షబానా అఫ్రోజ్, డాక్టర్ బోసాని బాలరాజు బల్వంత్ కుమార్ లకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ డాక్టర్ బోసాని బాలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డేనియల్ రాజ్ వనజ అశోక్, మహబూబ్నగర్ జిల్లా నుండి విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మెగా రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈశ్వర్



రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి అశోక్, మేడ్చల్ జిల్లా కోశాధికారి కే పరశురామ్ గౌడ్, మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కే శ్రీనివాసచారి, సీనియర్ కరస్పాండెంట్ టీ కోటిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు మండల ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞత అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి కే నర్సిరెడ్డి ఆర్థిక కార్యదర్శి డాక్టర్ టీ పవన్ కుమార్ లను రాష్ట్ర , జిల్లా మండల సభ్యులు సన్మానం చేశారు.

## లక్ష తులసి పూజలో మాజీ ఎమ్మెల్యే దంపతులు

**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/మహేంద్రవాడ):**



రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించిన లక్ష్మ తులసి పూజలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి కో ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం అనపర్తి మండలం మహేంద్రవాడ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో కర్రి రామకృష్ణారెడ్డి నిర్వహించిన లక్ష తులసి పూజలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మ దంపతులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా రంజక పాలనే లక్ష్యం: నల్లమిల్లి

**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/పెడపర్తి):**

ప్రజా రంజక పాలనే లక్ష్యంగా సంక్షమం,అభివృద్ధి సమపాళ్లలో నడిపిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి మండలం పెడపర్తి లో రూ.50.30 లక్షల అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. పెడపర్తి లో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించే విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.12.70 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్, రెండు లక్షల వ్యయంతో నిర్మించిన గోశాల షెడ్డు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన జనసేన నేతలు

**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి:(అనపర్తి/రాజమహేంద్రవరం):**

రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన కళ్యాణ్ శ్రీనివాస్ ను జనసేన నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో రాజమహేంద్రవరం కార్పొరేషన్ జనసేన అధ్యక్షులు వై శ్రీను, కాకినాడ ఆత్మ కమిటీ చైర్మన్ రావాడ నాగు, రాష్ట్ర హస్తకళా డైరెక్టర్ ఆర్డీఎస్ ప్రసాద్ ఉన్నారు. ఈ సందర్భంగా రావాడ నాగు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో పయనించడం జరుగుతుందని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో సంక్షమం, అభివృద్ధి పాలన సాగుతోందని నాగు పేర్కొన్నారు.



## ఆది శంకరులు-శ్రీ శృంగేరి శారదా పీఠ ఆధ్యాత్మిక ప్రవచనం

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి- సత్తి వెంకట రెడ్డి(అనపర్తి):**

శ్రీ శారదా సంగీత కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్యాగరాజు స్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ ప్రవచనం కొనసాగింది. సోమవారం కొనసాగిన శ్రీనివాస బంగారయ్య శర్మ ప్రవచన కార్యక్రమం అమ్మిరెడ్డి ఆయిల్స్ అధినేత సబ్బెళ్ళ అమ్మిరెడ్డి సౌజన్యంతో నిర్వహించుకోగా ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ అధినేత సత్తి సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీనివాస బంగారయ్య శర్మ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తమలంపూడి చిన ఆదిరెడ్డి, నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, కొవ్వూరి రఘునాథరెడ్డి, నల్లమిల్లి మునీశ్వర రెడ్డి, సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.



## మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ నేత బండి రమేష్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పరమేశ్వర్ రెడ్డి తదితరులు సోమవారం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు. పేద ప్రజలకు మేలు చేకూరేలా ప్రభుత్వం అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలను చేపడుతుందని అభిప్రాయపడ్డారు.

## సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మేలు... టి పి సి సి ఉపాధ్యక్షులు బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఫతేనగర్ డివిజన్ లో పార్టీ నాయకుడు వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు తరచు నిర్వహించడం ద్వారా పేదప్రజలకుకు మంచి జరుగుతుందని పార్టీకి కూడా లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కే రమేష్, హమీద్ ,అరుణ్ , వినయ్,నవాబ్, వరహాల స్వామి ,జహంగీర్, దినేష్ కుమార్ ,గంధం రాజు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్బంధించిన వెనిజులా అధ్యక్షుడు మధురోను వెంటనే విడుదల చేయాలి

» అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యుద్ధ ఉన్మాదాన్ని ఖండించండి
» సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి



అంతర్జాతీయ భద్రతా నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా వెనిజులా పై యుద్ధం చేసి ఆ దేశ అధ్యక్షుడు అయిన మధురోను అతని భార్యను అక్రమంగా అరెస్టు చేసి దేశ అధ్యక్షుడు కి చేతులకు బేడీలు వేసి అమెరికాలో నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అని దీన్ని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండించాలని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ అమెరికాలో డ్రగ్స్ పోటెత్తడానికి వెనిజులా అధ్యక్షుడు కారణం అని చెప్పి అమెరికా అధ్యక్షుడుడోనాల్డ్ ట్రంప్ వెనిజులా దేశం పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షున్ని అక్రమంగా నిర్బంధించడం సరైనది కాదన్నారు. ప్రతి దేశానికి సరిహద్దు ఉంటుందని అక్కడ భద్రతా సిబ్బంది ఉంటారని ఆ భద్రతా సిబ్బంది దాటి అమెరికాలోకి ఏ విధంగా డ్రగ్స్ వస్తుందని అమెరికాకు తెలియదని ప్రశ్నించారు. డ్రగ్స్ కారణం చూపి ఆ దేశంలో ఉన్నటువంటి అపారమైన చమురురునిక్షపాలను ఆక్రమించుకోవడానికి ఆ దేశం పై పెత్తనం చేయడానికి ట్రంప్ యుధోన్మాదంతో అహంకారంతో దాడి చేసి వెనిజులాను అస్థిరపరచాలని దుర్మార్గమైన చర్యకు ట్రంపు వడిగట్టారని అన్నారు. పెట్టుబడి దారిదేశమైన అమెరికాకు ప్రత్యామ్నాయంగా వెనిజులాలో ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతూ ఆ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకపోవడానికి ప్రయత్నిస్తున్న మధు కోడను అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. అంతర్జాతీయంగా ఇలాంటి యుద్ధ ఉన్మాది అయినా ట్రంప్ యుద్ధ ఉన్మాదాన్నిఎండగట్టాలని అన్నారు . 2012 సంవత్సరం నుంచి అమెరికాలో ఆర్థిక సంక్షభం పెరుగుతుందని నిరుద్యోగం పేదరికం అమెరికాలో పెరుగుతుందని దీని నుండి బయటపడడానికి ఇతర దేశాల మీద దాడులు చేయడం యుద్ధాలను ప్రోత్సహించడం అమెరికా చెప్పితే విననిదేశాలను అస్థిరపరచడం జరుగుతుందన్నారు ప్రపంచ పరిణామం మానవ చరిత్రను చూస్తే పెట్టుబడిదారు దేశాలుఅంతరించి తప్పకుండా ప్రత్యన్మాయ ప్రభుత్వాలు కమ్యూనిస్టు దేశాలుగా ఏర్పడినయని అమెరికాలో కూడా భవిష్యత్తులో అదే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు ఇప్పటికైనా అమెరికా అధ్యక్షుడు ట్రంపు వెనుజుల అధ్యక్షున్ని వెంటనే నిర్బంధ నుండి విడుదల చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు

# ఆర్థిక సాయం అందజేతా పుట్టపాక 1993- 1994 ఎస్ఎస్సి బ్యాచ్

**తెలుగు వెలుగు జనవరి 5 రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన గజం ఉమాశంకర్ పుట్టపాక వాస్తవ్యులు వారి మిత్రులు 1993–94 రాజ బ్యాచ్. వారి భార్య పిల్లలకు 1 లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత సత్యనారాయణ, ఉపసర్పంచ్ బండమీద కిరణ్, మరియు క్లాస్మేట్స్ శివ శెట్టి శ్రీనివాస్ , చెర్రీ పల్లి నాగరాజు, గజం కృష్ణకుమార్ ,గజం మురళి,కర్నాటి వెంకటేష్ ఐటిపాముల శంకర్, కర్నాటి చంద్రశేఖర్, కొలను వెంకటరమణ, బండమీది శ్రీను, మల్లారెడ్డి మరియు గ్రామ పెద్దలు క్లాస్మేట్స్ హాజరయ్యారు.

# వెనిజులా పై అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఖండిద్దాం



**గజ్వేల్ జనవరి 05, తెలుగు వెలుగు**
వెనిజులా పై అమెరికా అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో ను అతని భార్యను అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ గజ్వేల్ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ వెనిజులపై అమెరికా అక్రమంగా బాంబు దాడులు చేసి అధ్యక్షుడు నికోలస్ ఆయన భార్యను కిడ్నాప్ చేయడాన్ని ఉగ్రవాద చర్య అన్నారు అమెరికా అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి దాడి చేయడం దారుణం అన్నారు వెనిజులా మరకద్రవ్యాల సరఫరా చేస్తుందని కుంటి సాకు చెప్పి వెనిజులలో ఉన్న అత్యంత సారవంతమైన చమురు వనరులను ఆక్రమించుకోవడానికి గత 20 సంవత్సరాలుగా అమెరికా ప్రయత్నం చేస్తున్నదని అందులో భాగమే ఈ ఉగ్ర దాడి అన్నారు ఇలా అగ్ర రాజ్యాలు దాడులు చేసుకుంటూ పోతే ప్రపంచంలో తీవ్ర అశాంతి నెలకొంటదని అన్నారు ఈ దాడులను ప్రపంచమంతా ఖండించాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్, రంగారెడ్డి,అమ్ముల బాల నరసయ్య, నాయకులు మొగుళ్ళ రాజు, కొమ్ము స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, వెంకట్రావు, మనోజ్ కుమార్,రాజులు, రమేష్, కార్మికులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 8 మందికి ఒకరోజు జైలు శిక్ష

**- మద్యం సేవించి వాహనాలు నడిపిన (04) మందికి, 40,000/- రూపాయల జరిమానా**
**- గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్**



**గజ్వేల్ జనవరి 05, తెలుగు వెలుగు**
గజ్వేల్ సీఐ రవికుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 12 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి (04) మందికి 40,000/- రూ జరిమానా (08) మందికి ఒక రోజు జైలు శిక్ష విధించారు ఈ సందర్భంగా గజ్వేల్ సిఐ రవికుమార్ మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు

# మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం చట్ట ప్రకారం నేరం

» రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
» మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి
» గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం. మురళి, గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్,





**గజ్వేల్ జనవరి 02, తెలుగు వెలుగు**
సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్ సురక్ష అభియాన్/ రహదారి భద్రత అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం. మురళి, గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, విజేత డిగ్రీ కళాశాల విద్యార్థుల విద్యార్థులకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు.మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు.జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్ ఎలా ఉంటాయి, ఎలా పాటించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్ చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేయాలి.



**తెలుగు వెలుగు బెజ్జంకి జనవరి 5:** ఐదు ఏళ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని సిద్దిపేట జిల్లా బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్ పెద్దన్న అన్నారు. సోమవారం బెజ్జంకి మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో కొత్తగా చేరిన చిన్న పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం,అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ హాజరై చిన్న పిల్లలకు అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ

ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ,ఐదు ఏళ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దోమల మహేష్, వార్డు సభ్యులు శివకష్ణ, సాయి సింధుజ, అంగన్వాడి టీచర్ కనక లక్ష్మ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు తీర్పు చెంపపెట్టు.



**సంగారెడ్డి తెలుగు వెలుగు 5:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి , శాసనసభా పక్ష ఉప నాయకులు హరీష్ రావు పై రాజకీయ కక్షతో ఫోన్ ట్యాపింగ్ పేరుతో బురదజల్లే ప్రయత్నం చేసిన కుట్రలు చివరికి బట్టబయలయ్యాయి.ఫోన్ ట్యాపింగ్ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు తీర్పు చెంపపెట్టు.ఆధారాలు లేకుండా, కావాలనే పేరు చెడగొట్టే ప్రయత్నాలు చేసినప్పటికీ న్యాయం తన పని తాను చేసింది..ఇకపై ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావు నీ విచారించేదుకు విలులేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.నిజాయితీ, పారదర్శకతకు నిలువెత్తు నిదర్శనంగా హరీష్ రావు గారు నిలిచారు. ఈ పరిణామం ద్వారా ప్రజాస్వామ్యంలో ఎంతటి కుట్రలైనా న్యాయాన్ని ఓడించలేవని మరోసారి స్పష్టమైంది.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుల గొంతు నొక్కాలని చూస్తే ఫలితం ఇలానే ఉంటుంది.

# టిఆర్పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద 10 విడత అన్నదానం

**- అన్నదాన కార్యక్రమానికి సహకరించిన మిత్రులు దాతలకు ధన్యవాదాలు తెలిపిన అధ్యక్షరాలు ఇంద్రపాల భవాని**

**మేడ్చల్ జిల్లా తెలుగు వెలుగు**

**పదో విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు : ఇంద్రపాల సత్యనారాయణ**





తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ - మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం పదవ విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ అధ్యక్షరాలు ఇంద్రపాల భవాని మాట్లాడుతూ మిత్రులు దాతల సహకారంతో కలెక్టర్ కార్యాలయం వద్ద పదో విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన దాతలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. గత పది విడతల నుండి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వృద్ధులు వికలాంగులు మహిళలు సందర్శకులకు సుమారు 1000 నుండి 1500 మంది వరకు అన్న అన్నదానం అందించామని ఆమె వివరించారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ మరింత ఎక్కువ మందికి అన్నదానం చేస్తామని ఆమె అన్నారు. పదో విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన బిజెపి సీనియర్ నాయకులు, నాగారం డివిజన్ చందీస్వర్ నగర్ కాలనీ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ రెడ్డికి సంస్థ తరఫున ధన్యవాదాలు తెలిపారు. మేము చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ మాకు అండగా నిలుస్తున్న నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డికి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. మా సంస్థపై మీ ఆధార అభిమానాలు మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు దావత్ అరుణ్ కుమార్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అంబాల విష్ణు, జిల్లా కోశాధికారి చిక్కుడు నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ సెంచరీ కొట్టింది.. కోడి మాంసం కేజీ రూ.300

కోడి మాంసం ధర కొండెక్కింది. నూతన సంవత్సరం ఆరంభంలోనే ట్రిపుల్ సెంచరీ కొట్టింది. మూడు నెలలుగా రూ.260 వద్ద కొనసాగుతున్న ధర రెండు వారాల వ్యవధిలోనే రూ.300కి చేరింది. ఇప్పటికే గుడ్డు ధర చూసి గుడ్లుతేలేస్తుండగా.. పెరిగిన మాంసం ధరతో కళ్లుతిరుగుతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు.

# జీహెచ్ఎంసీ విభాగాల పనితీరుపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలి: కమిషనర్ ఆర్.వి. కర్ణన్

**హైదరాబాద్, జనవరి 05, తెలుగు వెలుగు**
జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ విభాగాల పనితీరు, వాటి బాధ్యతలపై నూతనంగా బాధ్యతలు చేపట్టిన అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సూచించారు.
ఇటీవల జీహెచ్ఎంసీని 6 జోన్ల నుంచి 12 జోన్లకు, 30 సర్కిళ్ల నుంచి 60 సర్కిళ్లుగా పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో, నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో జీహెచ్ఎంసీ విభాగాల పనితీరుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హెల్త్ అండ్ సానిటేషన్, రెవెన్యూ అండ్ ప్లానింగ్, అడ్మినిస్ట్రేషన్ అండ్ సపోర్ట్, అర్బన్ సర్వీసెస్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాలకు చెందిన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా ఆయా విభాగాల విధులు, బాధ్యతలు, పనితీరు అంశాలను అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లకు వివరించారు.
ఈ సందర్భంగా అధికారులు అడిగిన సందేహాలకు సంబంధిత విభాగాధికారులు సమాధానాలు ఇచ్చారు.
అనంతరం కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, విభాగాల పనితీరు పై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు నూతన అధికారులు తమ బాధ్యతలను స్పష్టతతో, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ నెల 6వ తేదీన ఇంజనీరింగ్ ప్రాజెక్టులు, 7వ తేదీన సానిటేషన్, 8వ తేదీన టౌన్ ప్లానింగ్, 9వ తేదీన మెయింటెనెన్స్ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
జోన్ల వారిగా జీహెచ్ఎంసీ వివిధ విభాగాల పనితీరు, వాటి కోర్ విధులపై సమగ్రంగా వివరించేలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు సిద్ధం చేయాలని కమిషనర్ విభాగాల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమాలను అధికారులు సద్వినియోగం చేసుకొని జీహెచ్ఎంసీ పనితీరుపై సమగ్ర అవగాహన పొందడంతో పాటు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు.
సమావేశంలో అదనపు కమిషనర్లు సృజన ,వినయ్ కృష్ణారెడ్డి, హేమంత్ కేశవ్ పాటిల్ , రఘు ప్రసాద్, పంకజ, మంగ తాయారు, సత్యనారాయణ, జోనల్ కమిషనర్లు జి. ముకుందరెడ్డి, అపూర్వ్ చౌహాన్, కె. చంద్రకళ, రాధికా గుప్తా, రవి కిరణ్, ప్రియాంక అలా, సంచిత్ గంగ్వార్, హేమంత్ బోర్కడే, సహదేవ్ రావు, చీఫ్ ఇంజనీర్లు సహదేవ్ రత్నాకర్, జ్యోతి తదితర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వెనెజుల పై అమెరికా సాయుధ దురాక్రమణ ను ఖండిస్తూ

**విద్యానగర్ లో నిరసన.**
**హైదరాబాద్ జనవరి 5 తెలుగు వెలుగు,**
వెనెజులపై అమెరికా సాయుధ ఖండిస్తూ దురాక్రమణ ను చేయడాన్ని ఖండిస్తూ సి.పి.ఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఈరోజు విద్యానగర్ చౌరస్తాలో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది.
ఈ నిరసన అనంతరం సి.పి.ఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం.హన్మేష్ ,రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు సదానందం, పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు స్వరూప , ıఖజ×రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రవీణ్, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎం ప్రదీప్, పి.డి.ఎస్.యు రాష్ట్ర కార్యదర్శి అనిల్ ప్రసంగించారు.
వక్తలు మాట్లాడుతూ నిన్న రాత్రి అమెరికా




సామ్రాజవాదం వెనేజుల పై సాయుధ దాడి చేయడానికి ఖండిస్తున్నామన్నారు. గత సంవత్సరం కాలంగా బెదిరిస్తూ అర్ధరాత్రి వెనెజుల పై సైనిక స్థావరాలపై , నివాస స్థావరాలపై దాడి చేసి ప్రజల్ని చంపడాన్ని దుర్మార్గమన్నారు.దేశ అధ్యక్షుడైన నికోలాస్ మధురోను,అతని జీవిత సహచరి సిలియా ఫోరస్ ను కిడ్నాప్ చేసి న్యూయార్క్ తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు.అమెరికా ఇలా అనేక దేశాలపై దాడులు చేస్తూ, విధ్వంసం చేస్తూ దేశాలను స్వాధీన పరచుకుంటున్నది. ఆయా దేశాల ఖనిజాలను స్వాధీనం చేసుకుంటున్నది వెనిజులా డ్రగ్స్ సరఫరా చేస్తుందని అబద్ధాలు ఆడుతూ, కేసులు పెట్టి ,దాడులు చేస్తున్నది. వెనిజులలో ఉన్న ముడి చమురు ను ,సహజ వాయువు నూ, ముడి ఖనిజాలను, బంగారు నిల్వలను స్వాధీనం చేసుకునేందుకు ఈ కుట్ర పన్నిందన్నారు.గతంలో ఇరాకు ,అఫ్ఘాన్ ,లిబియా ,పాలస్తీనా ,లా పై దాడులు చేసిందన్నారు.అమెరికా కిడ్నాప్ చేసిన మధురో తన సహచరిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భద్రత మండలి, ఐక్యరాజ్యసమితి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.
ఈ నిరసనలో జూశీష నాయకులు వరలక్ష్మ ,విజయలక్ష్మ,పుష్ప,శ్యామల, నాగలక్ష్మ ,ప్రజా సంఘాల నాయకులు రవి కుమార్ ,కృష్ణ బాబు, భాస్కర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ꞉విద్యుత్꞉ వెలుగులు.. వ్యవస్థలో సమూల మార్పులు!

- **శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటన**
- **మూడేళ్లలో 3.44 లక్షల వ్యవసాయ కనెక్షన్ల మంజూరు**
- **రంగంలోకి విద్యుత్ అంబులెన్స్‌లు.. 1912కు ఫోన్ చేస్తే చాలు పరిష్కారం**
- **ప్రజా బాట ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం**

**హైదరాబాద్ జనవరి 5. తెలుగు వెలుగు.**
రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని పటిష్టం చేస్తూ, రైతులకు మరియు సామాన్య ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. సోమవారం శాసనమండలిలో నబ్ఘ్అశీఅ ఞ్రశీబతీ లో విద్యుత్ శాఖపై జరిగిన చర్చకు ఆయన సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. గత ప్రభుత్వాల హయాంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తూనే, ఆధునిక సాంకేతికతతో విద్యుత్ శాఖను ప్రజల ముంగిటకే తీసుకెళు్తన్నామని ఆయన వివరించారు.
2022 జనవరి నుంచి 2025 డిసెంబర్ వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, ఏకంగా 3,44,462 మంది రైతులకు కొత్త విద్యుత్ కనెక్షన్లు కల్పించినట్లు తెలిపారు. కనెక్టెడ్ లోడ్ కనెక్షన్ల అనుగుణంగా 75,686 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. సీనియారిటీని ప్రాతిపదికన తీసుకుని ఎక్కడా వివక్ష లేకుండా కనెక్షన్లు ఇస్తున్నామని, మరో 9,700 మంది రైతులకు లైన్ పనులు పూర్తి కాగానే ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గడిచిన రెండేళ్లలో (2024, 2025) దాదాపు 2 లక్షల అదనపు కనెక్షన్లు ఇవ్వడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

**అంబులెన్స్ తరహాలో విద్యుత్ సేవలు**
విద్యుత్ అంతరాయం కలిగితే గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండా, ꞉108꞉ తరహాలో విద్యుత్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేసిన వెంటనే మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, థర్మల్ విజన్ కెమెరాలు, సేఫ్టీ గేర్ బాక్సులతో కూడిన వాహనం క్షేత్రస్థాయికి చేరుకుంటుందని తెలిపారు. ఈ వాహనంలో ఒక ఇంజనీర్ మరియు ఇద్దరు సిబ్బంది ఉండి యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరిస్తారని వివరించారు.

**ట్రాన్స్‌ఫార్మర్లు,స్తంభాలు, వైర్ల కొరత లేదు**
రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు లేదా వైర్ల కొరత లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ꞉ప్రజా బాట꞉ కార్యక్రమంలో అధికారులు వారానికి మూడు రోజులు పొలాల్లోనే ఉండి వంగిన స్తంభాలను, వేలాడుతున్న తీగలను సరిచేస్తున్నారని చెప్పారు. సభ్యులు ఏదైనా సమస్యను లిఖితపూర్వకంగా తన దృష్టికి తెస్తే, కేవలం 24 గంటల్లోనే పరిష్కరిస్తామని సభలో ధీమా వ్యక్తం చేశారు.

# కరెన్సీ పై గాంధీ బొమ్మ ను తొలగించే కుట్రలను తిప్పి కొట్టాలి

- **ఆదివాసీ కార్యకర్త సమ్మేళనం ముగింపు సభలో టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**హైదరాబాద్ జనవరి 5 తెలుగు వెలుగు,**
నేషనల్ ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి లో మూడు రోజుల పాటు జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా ఆదివాసి కార్యకర్తల, నాయకుల శిక్షణ శిబిరం సోమవారం తో ముగిసింది. ఈ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ సురేష్ శెట్కార్, TGIIజ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్, నేషనల్ ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణా శిబిరం లో పాల్గొన్న కార్యకర్తలకు ముఖ్య అధితుల చేతుల మీదుగా వారికి ప్రశాంస పత్రాలు అందజేశారు. .
ఆదివాసీల హక్కులు, సంక్షమ పథకాలపై అవగాహన ప్రధాన ఎజెండా గా జరిగిన ఈ శిక్షణా




కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమం లో ప్రతీ ఒక్కరూ సిన్సియర్ గా చాలా ఇష్టంగా పాల్గొన్నారన్నారు.ఇలాంటి క్యాంపు సంగారెడ్డి లో జరగడం సంతోషంగా ఉందని తెలిపారు.
నారాయణఖేడ్ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఆ ప్రాంతంలో ఇండస్ట్రియల్ ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ అవకాశం కలిపిస్తామని హామీ ఇచ్చారు.
కాంగ్రెస్ పార్టీ కన్న తల్లి లాంటి దన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయని వారు గాంధీ బొమ్మ ను తొలిగించాలని కుట్ర చేస్తున్నారని అందరం ఏకం అయ్యి అలాంటి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.
ఇతర పార్టీలు మాటలతో సరిపెట్టుకుంటారు. ..కానీ కాంగ్రెస్ పార్టీ ఆలా కాదు... ఇచ్చిన మాటను నిలబెట్టుకొని తీరుతుంద ని వివరించారు. అదివాసీ శిక్షణలో జరిగిన చర్చలు, విషయాలను బయట చెర్చించా లని కోరారు. అనంతరం ఎంపీ సురేష్ శెట్కార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరు ను తీసేసి కేంద్ర ప్రభుత్వం తప్పు చేసిందన్నారు. కేంద్రం చర్యలకు వ్యతిరేకం గా పార్లమెంట్ లో పోరాటం చేస్తామన్నారు.
గరిబోళ్ల కు ఉపాధి కల్పించకుండా, గరిబోళ్లను పెంచే విదంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు..

## రూ. 200 కోట్లఅబశ్రీశ్రీతో మేడారం ఆధునీకరణ

- **200 సంవత్సరాలు నిలిచేలా రాతి కట్టడాలు**
- **కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు**
- **రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్ జనవరి5 తెలుగు వెలుగు**
– గిరిజన, గిరిజనేతరుల ఆరాధ్యదైవాలైన సమ్మక సారలమ్మ జాతర నేపథ్యంలో సుమారు 200 కోట్ల రూపాయిలకు పైగా ఖర్చుతో ఆధునీకరణ పనులు చేపట్టామని, ఇప్పటికీ దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.
సోమవారం శాసనమండలిలో ఈ మేరకు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ .. కనీసం 200 సంవత్సరాలకు పైగా నిలిచేలా రాతి కట్టడాలతో ఆధునీకరణపనులు చేపట్టామని వివరించారు. ఈ మేడారం చుట్టుపక్కల సుమారు 10 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రోడ్ల నిర్మాణం చేపట్టామని, ఇప్పటికే ఆధునీకరణ పనుల కోసం 29 ఎకరాల భూమిని అధికారికంగా సేకరించామని తెలిపారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మరో 63 ఎకరాల భూ సేకరణకు నిర్ణయించామని వెల్లడించారు.
ఈనెల 29 నుంచి 31 వరకు జరిగే మేడారం జాతర కోసం కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో నిర్లక్ష్యనికి గురైన ఈ మేడారం జాతర, ఏర్పాట్లు, ఆధునీకరణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సూచనల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా తాను, ఈ ములుగు నియోజకవర్గ ప్రతినిధి, మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలతో కలిసి పలు మార్లు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ఈనెల 18 వ తేదీన మేడారం ఆధునీకరణ పనులు ప్రారంభించేందుకు గాను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో సహా శాసనసభ, శాసన మండలి సభ్యులను, మంత్రులు, స్పీకర్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## డ్రగ్స్ మద్యం బాటిల్ లో పట్టివేత..



**హైదరాబాద్ జనవరి 5 తెలుగు వెలుగు,**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎక్సైజ్ పరిధిలోని చిరాగ్‌పల్లి ప్రాంతంలో ఎక్సైజ్ టీమ్‌లు చేపట్టిన తనిఖీల్లో మద్యం నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ బాటిళ్లు, ఎండీఎం డ్రగ్స్ పట్టుబడ్డాయి.
నమోదు చేసిన మూడు కేసుల్లో 0.42 గ్రాముల ఎండీఎంఎ డ్రగ్స్, మరో రెండు కేసుల్లో 13.8 లీటర్ల ఎన్‌డీపీఎల్, 8.8 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు మెదక్ డిప్యూటి కమిషనర్ హరికిషన్ తెలిపారు.
ఈ కేసుల్లో కే.అనురుథ్‌రెడ్డి, ఐ జగదీష్ వర్మ, ఎస్. రమేష్ లను అరెస్టు చేసి జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో పాల్గోన్నారు.
ఈ తనిఖీల్లో సంగారెడ్డి డీటీఎఫ్, జహీరాబాద్ టీమ్‌ల పాల్గన్నాయి.

## గట్టిగా నిలదీస్తామన్నారు... ఇప్పుడేమో జారుకున్నారు...!!

- **బీఆర్ఎస్ సభ్యులపై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్**

**హైదరాబాద్ జనవరి 5 తెలుగు వెలుగు,**
ప్రభుత్వాన్ని నిలదీస్తామంటూ బీరాలు పలికిన బీఆర్ఎస్ సభ్యులు... ఇప్పుడు సభ నుంచే జారుకున్నారని మంత్రి శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. బీఏసీలో అనేక ప్రశ్నలు లేవనెత్తి... ఇప్పుడు అసలు కనిపించడమే లేదన్నారు. శాసన సభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదన్నారు. అసలు వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం సభలో కృష్ణా జలాలపై ప్రజెంటేషన్ ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి, కానీ... బయట చెప్పడం ఎంత వరకు సమంజసమన్నారు. ‹స్పీకర్› ను అగౌరవ పరిచేలా వ్యవహరించిన బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని సభాపతికి విజ్ఞప్తి చేశారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన డిప్యూటీ మేయర్...

**హైదరాబాద్, జనవరి 6: తెలుగు వెలుగు,**




గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో కమిషనర్ ఆర్.వి. కర్ణన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నగర అభివృద్ధి, ప్రజాసౌకర్యాల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ పటిష్ఠత వంటి అంశాలపై ఇరువురు సానుకూలంగా చర్చించారు. నగరాన్ని మరింత శుభ్రంగా, సురక్షతంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని డిప్యూటీ మేయర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కమిషనర్ ఆర్.వి. కర్ణన్ గారు నూతన సంవత్సరంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ ముందుకు సాగుతుందని తెలిపారు.

తెలుగు-వెలుగు

మంగళవారం జనవరి 6, 2026

# జయ జయహే గీతం ద్వారా అందెశ్రీ తెలంగాణ ప్రజలను ఏకం చేశారు

- తెలంగాణ సాంస్కృతిక, సామాజిక పురోగతికి కృషిచేసిన అందె శ్రీ. వారి కుమారుడికి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం
- శాసన మండలి లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ జనవరి 5 తెలుగు వెలుగు.**
జయ జయహే తెలంగాణ గీతం ద్వారా రాష్ట్ర ప్రజలను ఏకం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన అందెశ్రీ సేవలను ప్రభుత్వం గుర్తించింది, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయి ంచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.
అందెశ్రీగా పిలవబడే అందె ఎల్లయ్య తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా రేపర్తి గ్రామంలో అనాధ అయిన అందెశ్రీ పశువుల కాపరిగా ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని గీత రచయితగా ఎదిగారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎటువంటి సాధికారత విద్య లేకున్నా తెలంగాణ గ్రామీణ మరియు అనగారిన వర్గాలను ప్రతిబింబించేలా ఆయన 3 వేల కవితలు .రచించారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశలు, పోరాటాలు వాటి స్ఫూర్తిని తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన రచించిన జయ జయ హే తెలంగాణ గీతం రాష్ట్ర ప్రజలను ఏకం చేయడంలో ప్రముఖ పాత్ర వహించిందని తెలిపారు. గౌరవనీయమైన వ్యక్తికి ప్రతీకగా నిలిచిన అందెశ్రీ వారసత్వం తెలంగాణ అంతట కొనసాగుతుంది అన్నారు. అందెశ్రీ విప్లవాత్మక కవితలు భావోద్వేగంతో కూడిన గేయాలు కార్మికులు, రైతులు, అణగారిన వర్గాలను ప్రభావితం చేయడమే కాకుండా వారి పోరాటాలను వ్యక్తీకరించాయి, తెలంగాణ సంస్కృతికి స్వరంగా నిలిచాయి అన్నారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా చేయాలని 2- జూన్- 24 న 783 జీవో ద్వారా ఆమోదించిందని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి వారు అందించిన అమూల్యమైన సేవలను దృష్టిలో పెట్టుకొని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. వారి అకాల మరణంతో నష్టపోయిన వారి కుటుంబం సామాజికంగా, ఆర్థికంగా ఎదుర్కొనే సవాళ్లపై సకాలంలో మానవీయ దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాజిక న్యాయ సూత్రాలు, పరిపాలన సంబంధమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉందని వివరించారు. ఈ చర్య తెలంగాణ ఐక్యత, పురోగతికి తన జీవితాన్ని అంకితం చేసి సాంస్కృతికి ప్రతీకగా నిలిచిన అందెశ్రీని గుర్తించి గౌరవించి ప్రభుత్వం కుటుంబానికి హామీ ఇస్తుందని తెలిపారు.
తెలంగాణ సమాజం అంటేనే కవులు కళాకారులు, వారి దగ్గర ఉన్న కలలు అన్నీ పీడిత ప్రజల విముక్తి కోసం సమ సమాజ నిర్మాణం కోసం, వారి ఆశయాలు ఆశలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో చాలామంది కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం గౌరవించుకుంటూ వచ్చిందని తెలిపారు.
అందెశ్రీ గేయం జయ జయహే తెలంగాణ ఈ సమాజాన్ని ఏ విధంగా మేలుకొలిపిందో అందరికీ తెలుసు తెలంగాణ ఉద్యమ సమయంలో జయ జయ గీతాన్ని పెద్ద ఎత్తున వాడుకొని రాష్ట్రం వచ్చినాక ఆనాటి పాలకులు ఆ గేయాన్ని, మనిషిని వదిలేసిన గత ప్రభుత్వాన్ని చూసాం అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడగానే ఆ గేయాన్ని అధికారిక గేయంగా ప్రకటించడమే కాకుండా వారిని ఏ రకంగా గౌరవించుకున్నామో రాష్ట్ర ప్రజలందరూ చూశారని తెలిపారు. దురదృష్టవశాత్తు అందె శ్రీ అకాల మరణం చెంది మన మధ్య లేకపోవడాన్ని చింతిస్తూనే వారి గౌరవాన్ని పెంపొందిస్తూ మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు అని వారు రాసి, పాడిన పాట స్ఫూర్తితో ఈ ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. మానవత్వంతో ఈ ప్రభుత్వం అందెశ్రీ కుటుంబాన్ని ఆదుకోవడం బాధ్యతగా భావించి వారి కుమారుడు దత్త సాయి కి ఉన్నత విద్యా శాఖలో డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమించినట్టు తెలిపారు తెలిపారు. 25 నవంబర్ 20 25న ఆర్డినెన్స్ 7 ద్వారా ఉద్యోగ నియామకం చేశామని, ఆరోజు శాసనమండలి సమావేశంలో లేనందున ఆ ఆర్డినెన్స్ ను ఈరోజు అందరి చేత ఏకగ్రీవంగా ఆమోదించుకోవడం హర్షనీయం అన్నారు.

# ఇసుక లోడింగ్ లో నిబంధనలు పాటించాలి..

- తేడాలు వస్తే సహించేది లేదు..
- అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం..
- క్వారీ వద్ద ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం
- టీజీఎండిసి సిబ్బందికి సూచన..
- వీణవంక మండలం చల్లూరు లో ఇసుక క్వారీ తనిఖీ
- పచ్చునూరు మామిడాల పల్లి లో ఇసుక చెక్ పోస్ట్ ల పరిశీలన..



**కరీంనగర్ జనవరి 5. తెలుగు వెలుగు,**
టీజీ ఎండిసి సిబ్బంది ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలనీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఇసుక రవాణా సందర్భంగా అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.
సోమవారం రాత్రి వీణవంక మండలం చల్లూరు లోని టీజీఎండిసి ఇసుక క్వారీ వేయింగ్ బ్రిడ్జి పనితీరును జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక లారీ లోడింగ్ వేయిట్ ను స్వయంగా పరిశీలించారు. క్వారీ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వే బిల్లులు డీడీలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిపి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి లారీ ఇసుక లోడింగ్ కు వచ్చే సమయంలో లారీలను వేయిట్ చేయాలని లోడింగ్ అయిన తర్వాత మళ్లీ ఒకసారి వేయిట్ చేయాలని సూచించారు. ఇసుక రవాణా చేసే ప్రతి లారీ ఎంట్రీ ఎగ్జిట్ వివరాలను సాండ్ ఆడిట్ యాప్ లో కచ్చితంగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో ఎలాంటి తేడాలు ఉన్నా ఉపేక్షంచేది లేదన్నారు. ఇసుకను తరలించే సమయంలో లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఇసుకపై టార్పాలిన్ కవర్లు కప్పి తీసుకెళ్లాలని సూచించారు. దీనివల్ల ఇసుక రోడ్డుపై పడకుండా ఉంటుందని వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. కస్టమర్లు డిడి చెల్లించిన ప్రకారం ఇసుక లోడింగ్ చేయాలని ఎక్కడైనా తేడాలు వస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్వారీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఇసుక లారీల డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు పాటించాలనీ సూచించారు. లోడింగ్ వెయిటింగ్ చేసే సమయంలో సిసి కెమెరాలో రికార్డు అయ్యేలా పర్యవేక్షంచాలని ఆ మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. లోడింగ్. లారీల వివరాల నమోదు చేసే గదిలో సీసీ కెమెరాలు అవసరమైన కంప్యూటర్లు అన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిదీ రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. లోడింగ్ విషయంలో ఎక్కడ కూడా నిబంధనలు అతిక్రమించవద్దని కలెక్టర్ సిపి సిబ్బందికి స్పష్టం చేశారు. అంతకుముందు వీణవంక మండలం మామిడాల పల్లి, మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామాల్లో ఇసుక చెక్ పోస్టులను కలెక్టర్ సిపి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఇసుక లారీ కి సంబంధించిన వే బిల్లులు డీడీలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. తద్వారా అక్రమ రవాణా చేసే వాహనాలను నియంత్రించాలని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా అక్రమ ఇసుక నిల్వలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఈ మేరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సిపి సూచించారు. ట్రైనీ ఐ పీ ఎస్ సోహం సునీల్, హుజురాబాద్ ఏసిపి మాధవి, వీణవంక మానకొండూరు తహసీల్దార్లు అనుపమ, విజయ్ టీజీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్ పలువురు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చెయాలి

- బాల కార్మికుల నిర్మూలనకు
- సమిష్టిగా పరిచేయాలి..
- బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠినంగా వ్యవహరించండి..
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్
- అశ్విని తానాజీ వాకడే..
- సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష..




**కరీంనగర్ జనవరి 5 తెలుగు వెలుగు,**
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోపాటు తప్పిపోయిన, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పిల్లలను రక్షంచాలని ఆడిషినల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. బాల కార్మికుల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు అందరూ విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో అడిషనల్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జనవరి 1 నుండి జనవరి 31 వరకు వివిధ శాఖల సమన్వయంతో పక్కగా నిర్వహించాలని ఆదేశించారు. పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా సహాయం అవసరమైన పిల్లలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు సమిస్టిగా విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. బడీడు పిల్లలు అందర్నీ పాఠశాలల్లో చేర్పించాలని పనిలో పెట్టుకుంటే యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కుటుంబాలకు దూరంగా ఉంటున్న వారిని గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని తెలిపారు. జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన ప్రత్యేకంగా కృషి చేసి బాల కార్మికులు లేని జిల్లాగా కరీంనగర్ జిల్లాలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఇంచార్జి జిల్లా సంక్షమ అధికారి సుగుణ, టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్, డీసీపీవో పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, లేబర్ కమిషనర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, క్వాలిటీ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సీడీపీవోలు, పోలీస్, లేబర్, బాలల రక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులతో కలిసి ఃఫూలేః సినిమా చూసిన సీఎం





**తెలుగు వెలుగు, సినిమా**
సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన ఃఫూలేః సినిమాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం వీక్షంచారు. శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత , ముఖ్యమంత్రి తన మంత్రివర్గ సహచరులు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలతో కలిసి అసెంబ్లీ నుంచి ఆర్టీసీ బస్సులో ప్రసాద్ ల్యాబ్‌కు చేరుకున్నారు. సామాన్య ప్రజల మాదిరిగానే ప్రజాప్రతినిధులందరూ బస్సులో ప్రయాణించడం విశేషం. సీఎం ప్రయాణిస్తున్న బస్సుకు పోలీసులు భారీ భద్రత కల్పించారు.అనంత్ మహదేవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ హిందీ చిత్రం గతేడాది ఏప్రిల్ 25న విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. చిత్రంలో జ్యోతిరావు పూలేగా ప్రతీక్ గాంధీ, సావిత్రీబాయి పూలేగా పత్రలేఖ పాల్ నటించారు. కుల నిర్మూలన కోసం ఆ దంపతులు చేసిన పోరాటాన్ని, మహిళా విద్య కోసం వారు ఎదుర్కొన్న సవాళ్లను సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. సామాజిక సంస్కర్తల జీవితాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు.

## 7.4 కేజీల గంజాయి పట్టివేత..



**హైదరాబాద్ జనవరి 5 తెలుగు వెలుగు,**
ఒరిస్సా నుంచి పాల్వంచకు బైక్‌పై తీసుక వస్తున్న 7.4 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సోమవారం పట్టుకున్నారు.
పాల్వంచ పట్టణ శివారు కేశవాపురం పంచాయతీ కార్యాలయం ఎదురుగా రోడ్డుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ ఎస్సై శ్రీహరి రావు సిబ్బంది తనిఖీలు చేపట్టారు.
నిందితుల నుంచి 7.4 కేజీల గంజాయితో పాటు బైక్‌ను మూడు సెల్ ఫోన్లను ముగ్గురు వ్యక్తులను పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.
ఈ కేసులో గొల్లపల్లి చిరాకుపల్లి కి చెందిన సాంబశివరావు, భూక్య శ్రీహరి, పోతుల చిన్న లను అరెస్టు చేసి స్టేషన్‌లో అప్పగించారు.
గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రావు, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్, ఏఈఎస్ తిరుపతి అభినందించారు.
పట్టుకున్న గంజాయి విలువ రూ. 3.50 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.

## కృష్ణ రావు దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జనసైనికుడు కృష్ణ రావు దంపతుల సిల్వర్ జూబ్లీ పెళ్ళిరోజు సందర్భముగా కూకట్‌పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఎల్లమ్మ బండ లోని వారి నివాసమునకు వెళ్లి దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడీ ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని కృష్ణ రావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి సంకల్ప యువ పురస్కార్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం.

- వలస సుభాష్ చంద్రబోస్
- యువజన అవార్డు గ్రహీత వ్యవస్థాపక అధ్యక్షులు
- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 5**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి జనవరి 23 పురస్కరించుకొని ఘనంగా నిర్వహిస్తున్నట్టు అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన, మహిళా సంఘాలకు రాష్ట్రస్థాయి సంకల్ప యువ పురస్కారం అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు .30 సంవత్సరాల వయసుగల యువజన సంఘాలకు, మహిళా సంఘాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. యువజన మహిళ సంఘాల ద్వారా వారు చేసిన సామాజిక సేవ రంగాలలో ప్రతిభ కలిగిన వారికి రాష్ట్రస్థాయి సంకల్ప యువ పురస్కార్ అవార్డులు ప్రధానం చేస్తున్నట్టు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు.యువజన మహిళా సంఘాలు దరఖాస్తు చేసే వారు చేసిన సామాజిక సేవా కార్యక్రమాల ఫోటోలు, ప్రెస్ క్లిప్పింగులు, వారికి వచ్చిన మెరిట్ సర్టిఫికెట్లు దరఖాస్తు కు జత చేసి పంపించగలరని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ నుండి విజ్ఞప్తి చేశారు.యువజన మహిళ సంఘాలు సామాజిక సేవ చేసిన వివిధ రంగాలలో నైపుణ్యం గల వారి వద్ద ఉన్న ఫోటోలు ప్రెస్ క్లిప్పింగ్ మెరిట్ సర్టిఫికెట్లు ఆధారంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా రాష్ట్రస్థాయిలో సంకల్ప యువ పురస్కార్ అవార్డులు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు .దరఖాస్తు చివరి తేదీ 15.1.2026 రోజు వరకు సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు ఈ అడ్రస్ కు వలస సుభాష్ చంద్ర బోస్ వ్యవస్థాపక అధ్యక్షులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఇంటి నెంబర్ 2-92 గ్రామము. కూరెల్ల. మండలం కోహెడ. జిల్లా సిద్దిపేట .పిన్ నెంబర్ 505473 పంపించగలరు అని తెలిపారు

## విద్యార్థులకు మోటార్ వాహన చట్టాలపై అవగాహన


- మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం
-అసిస్టెంట్ మోటార్ వాహన తనిఖీ అధికారి రజనీదేవి
- పలు స్కూల్ వ్యాన్ల తనిఖీ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని నంది కమాన్ వద్ద గల కృష్ణవేణి స్కూల్లో సోమవారం విద్యార్థులకు మోటార్ వాహన నిబంధనలు, రోడ్డు భద్రతపై జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రజనీదేవి విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై దిశానిర్దేశం చేశారు. పలు స్కూల్ వ్యాన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం వాహనదారులకే కాకుండా, రోడ్డును ఉపయోగించే ప్రతి పౌరుడికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ?ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించవచ్చని ఆమె వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, జీబ్రా క్రాసింగ్ వద్ద పాదాచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రాణాంతకం కావడమే కాకుండా తల్లిదండ్రులను కూడా ఇబ్బందులకు గురిచేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకటకృష్ణ, సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృద్విరాజ్ వర్మ పాల్గొన్నారు.

## గల్ఫ్ దొంగ ఏజెంట్ల ల మోసాలు చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- తెలంగాణ గల్ఫ్ బాధితుల సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు భూత్కూరి కాంత



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 5**
బాధితుని తల్లి కుమటం కాంతవ్వ కొడుకు వెంకటేష్ వయస్సు 27 గ్రామము బూరుగుపల్లి ,మండలం బోయిన్పల్లి, జిల్లా రాజన్న సిరిసిల్ల గ్రామమునకు చెందిన వారి కుమారుడు వెంకటేష్ సౌదీకి వెళ్లడం జరిగిందనీ,గత నాలుగు నెలల క్రితం ఏజెంటు మోసంతో సౌదీలో జైల్లో మగ్గుతున్నటువంటి వెంకటేష్
మోసం చేసినటువంటి ఏజెంట్ తునికి శేఖర్, గ్రామము తిప్పయ్య పల్లి ,మండలం కొడిమ్యాల జగిత్యాల జిల్లా వాసి కంపెనీ వీసా అని మాయ మాటలు చెప్పి రెండు లక్షలు తీసుకొని ఫేక్ వీసా ఇచ్చి అన్యాయం చేశాడనీ ,దొంగ ఏజెంట్ తునికి శేఖర్ వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు .ఎంతోమంది అమాయకుల ఆసరా తీసుకొని డబ్బులు లాగుతూ జల్సా రాయుడు గా తిరుగుతున్నాడని, దొంగ చాటుగా ఉంటున్నారని ,అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసేశీతవరకు తెలంగాణ గల్ఫ్ బాధితుల సంక్షమ సంఘం బాధితుల వెంట ఉంటుందని ఆమె అన్నారు. కంపెనీ వీసా కాకుండా ఈయన అవసరాల కోసం పని చేయించుకోవడం జరిగినదనీ ,
కంపెనీ వీసా ఇవ్వాలి అని కోరినందుకు , బెదిరింపులకు గురి చేసి ,తను చెప్పిన పని చేయడం వల్ల అక్కడ సౌదీలో పోలీసులు వెంకటేష్ ను అరెస్టు చేయడం జరిగిందనీ ,అక్కడ ప్రభుత్వము వెంకటేశుని చిత్రహింసలకు గురిచేస్తూ జైల్లో పెట్టినారనీ, తన తల్లికి ఫోన్ చేసి నేను చనిపోతానని చెప్పడం జరిగిందనీ తెలిపారు.తన కుటుంబము ,తల్లిదండ్రులు, భార్య బిడ్డలున్నారనీ ,తల్లిదండ్రులకు ఒక గాను ఒక కొడుకు ను కాపాడమని వేడుకుంటున్న బాధితుడు తల్లిదండ్రులు భార్య
నకిలీ ఏజెంట్ తునికి శేఖర్ తక్షణమే ప్రభుత్వము కఠిన చర్యలు తీసుకొని తగిన శిక్ష వేయవలసిందిగా కోరుకుంటున్నామనీ ,బాధితుడు తల్లి తండ్రులు తన కుమారుడిని త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.
ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్, తెలంగాణ గల్ఫ్ బాధితుల సంక్షమ సంఘం రాష్ట్ర కమిటీ
జాడి నాగభూషణం,చెరుకు జనార్ధన్, కాంతవ్వ, కళ్యాణి, తిరుమల్ ,శారద, సిహెచ్ .నాగభూషణం, తదితరులు హాజరు కావడం జరిగింది

## కరీంనగర్ జిల్లా: ఆర్టీసీ గ్రాడ్యుయేట్ ట్రైనీల 'శిక్షణ' వృథానేనా?

- మూడేళ్ల సేవలకు విలువ ఎక్కడ?

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 5**
రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీజీఆర్టీసీ లో మూడేళ్లుగా నిరంతరంగా సేవలందిస్తున్న గ్రాడ్యుయేట్ ట్రైనీలు (ఇంజినీరింగ్, నాన్‌ఉఇంజినీరింగ్) తమ భవిష్యత్తు ఏమవుతుందన్న ఆందోళన?
పట్టించుకోని ఆర్ టీ సి అధికారులు కొట్టుమిట్టాడుతున్న ఆర్టీసీ గ్రాడ్యుయేట్ ట్రైనింగ్ లు . ప్రభుత్వ సంస్థలో పనిచేస్తూ అనుభవం సంపాదించినా, ఆ అనుభవానికి ఎలాంటి గుర్తింపు లేకపోవడం తమను తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తోందని ట్రైనీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
రాష్ట్రవ్యాప్తంగా సుమారు 350 మంది గ్రాడ్యుయేట్ ట్రైనీలు టీజీఆర్టీసీ లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తుండగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే 33 మంది ట్రైనీలు మూడేళ్లుగా సంస్థ సేవలో కొనసాగుతున్నారు. డిపోలు, వర్క్‌షాపులు, పరిపాలనా విభాగాల్లో పూర్తి స్థాయి



ఉద్యోగుల్లానే బాధ్యతలు మోస్తున్నామని, అయినా తమను ఇప్పటికీ 'ట్రైనీలు'గానే చూస్తుండటం అన్యాయమని వారు వాపోతున్నారు.
ప్రభుత్వం విడుదల చేస్తున్న టీఎస్‌టీఎంఎస్, టీఎస్‌పీఎస్సీ తదితర నోటిఫికేషన్లలో తమకు ఒక్క మార్కు కూడా వెయిటేజీ ఇవ్వకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని ట్రైనీలు అంటున్నారు.
"ప్రైవేట్ సంస్థల్లో అనుభవానికి ప్రాధాన్యం ఇస్తారు, కానీ ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేసిన అనుభవానికి విలువ లేకపోవడం బాధాకరం" అని వారు ప్రశ్నిస్తున్నారు.
మూడేళ్లుగా ప్రజా రవాణా వ్యవస్థను నిలబెట్టేందుకు కష్టకాలంలోనూ విధులు నిర్వర్తించామని, కష్ట కాలంలోనూ ప్రాణాలను లెక్కచేయకుండా



సేవలందించామని గుర్తు చేస్తున్నారు.
"అనుభవం ఉన్నా లాభం లేకపోతే, ఈ శిక్షణ వల్ల ఉపయోగమేంటి? ఈ మూడు సంవత్సరాలు మా జీవితంలో వృథానేనా?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.
గ్రాడ్యుయేట్ ట్రైనీల నియామక సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని, శిక్షణ అనంతరం ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఇప్పుడు మౌనంగా ఉండటం నమ్మకద్రోహమని ట్రైనీలు ఆరోపిస్తున్నారు. పూర్తి కాల ఉద్యోగుల్లా పని చేయించుకుని, ఉద్యోగ హక్కులు ఇవ్వకపోవడం శ్రమ దోపిడీతో సమానమని వ్యాఖ్యానిస్తున్నారు.
ఇకపై కూడా ఇదే పరిస్థితి కొనసాగితే తమ కుటుంబ భవిష్యత్తు అంధకారమవుతుందని, వయస్సు పెరిగిపోతే ఇతర పోటీ పరీక్షలకు కూడా అనర్హులవుతామన్న భయం వెంటాడుతోందని ట్రైనీలు చెబుతున్నారు.
ప్రభుత్వం తక్షణమే స్పందించి, టీజీఆర్టీసీ గ్రాడ్యుయేట్ ట్రైనీల అనుభవానికి తగిన వెయిటేజీ ఇవ్వాలని, ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.
కనీసం ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా అయినా తమకు న్యాయం చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు. ప్రజా రవాణా వ్యవస్థ కోసం మూడేళ్లుగా శ్రమించిన తమ సేవలను ప్రభుత్వం గుర్తించాలనే ఒక్కటే తమ ఆశగా ట్రైనీలు పేర్కొంటున్నారు.
ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, గ్రాడ్యుయేట్ ట్రైనీల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందా? లేక మూడేళ్ల అనుభవం కాగితాలకే పరిమితమవుతుందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మార్మోగుతున్నాయి.

## వేములవాడను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలి

- అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని పర్యాటక రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం శాసనసభలో టూరిజం శాఖపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, వేములవాడలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.150 కోట్ల నిధులు వెచ్చిస్తూ విస్తరణ పనులు ఊపందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా మంత్రులు సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి శుక్ర, శని, ఆదివారాలతో పాటు సోమవారం రోజున వేములవాడకు 50 వేల నుంచి లక్ష వరకు భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భక్తులకు మరింత ఆకర్షణగా ఉంటుందన్నారు. అలాగే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సమీపంలోని



నాంపల్లి గుట్టకు రోప్‌వే ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందని చెప్పారు. ఆ ప్రాంతం ఎత్తైన ప్రదేశం కావడంతో అక్కడ ఒక ఎయిర్‌క్రాఫ్ట్ మోడల్ ఆకర్షణ కూడా ఏర్పాటు చేయవచ్చని సూచించారు. మిడ్ మానేరు డ్యామ్‌లో కూడా బోటింగ్‌కు విశేష అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సిరిసిల్ల వద్ద నిరుపయోగంగా ఉన్న బోటును అక్కడికి తరలించి, అదనపు బోట్లు ఏర్పాటు చేస్తే వేములవాడకు వచ్చే భక్తులకు మరింత పర్యాటక అనుభవం లభిస్తుందన్నారు. వేములవాడలో నిర్మించిన హరిత హోటల్ సరైన ప్రమాణాలతో లేకపోవడంతో భక్తులు ఆశించిన స్థాయిలో వినియోగించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన ప్రమాణాలతో పునర్నిర్మాణం చేసి అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 90 శాతం పూర్తయిన హరిత హోటల్ లో మిగిలిన పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. వేములవాడను కేంద్రంగా చేసుకొని పరిసర ప్రాంతాల్లోని నాగారం, మామిడిపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాలు, సనుగులలో శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయం, పోతారంలో లంక రామన్న ఆలయం, రుద్రంగి లో శ్రీ లక్ష్మ నరసింహ స్వామి ఆలయం వంటి పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను ఒకే హబ్‌గా అభివృద్ధి చేయాలని సూచించారు. అలా చేస్తే వేములవాడకు వచ్చిన భక్తుడు కనీసం ఒక రోజు పూర్తి స్థాయిలో ఉండే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. భక్తుల సంఖ్య నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో, ఆలయాభివృద్ధితో పాటు పర్యాటక సౌకర్యాల కల్పన కూడా అత్యవసరమని స్పష్టం చేసిన ఆది శ్రీనివాస్, టూరిజం శాఖ వెంటనే నివేదికలు తెప్పించి నిధులు మంజూరు చేయాలని సభ ద్వారా కోరారు. సంబధిత విషయాలపై మంత్రి జూపల్లి కృష్ణరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాజన్న ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.ఆది శ్రీనివాస్ అడిగిన విషయాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా ఎక్కటి సంజీవరెడ్డి నియామకం

**తెలుగు వెలుగు ప్రతినిధి**
తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని, ఉద్యమ స్ఫూర్తిని నిరంతరం నిలబెట్టిన ప్రముఖ ఉద్యమకారుడు ఎక్కటి సంజీవరెడ్డి ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా నియమించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ అధికారికంగా నియామక పత్రాన్ని అందజేయడంతో ఈ విషయం వెల్లడైంది.
ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, యువ కార్యకర్తలు పాల్గొని సంజీవరెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో ఆయన చేసిన త్యాగాలు,



పోరాటాలు, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తించి ఈ కీలక బాధ్యత అప్పగించామని ఫోరం నాయకత్వం స్పష్టం చేసింది.
నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా నియమించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలంగాణ ఉద్యమ కాలంలో తనతో కలిసి అడుగడుగునా పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.
తెలంగాణ సాధన సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ఇకపై మరింత సమిష్టిగా, సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 7వ తేదీన ఇల్లందకుంట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఉద్యమకారుల హామీల సాధన కోసం శాంతియుత నిరసన దీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.
ఈ శాంతియుత దీక్ష కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ స్వయంగా హాజరవుతున్నారని తెలిపారు. ఉద్యమకారుల సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ దీక్ష ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ దీక్షలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎక్కటి సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మళ్లీ చిగురింపజేస్తూ, ఉద్యమకారుల హక్కుల సాధన వరకు పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

## మహిళల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

- అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను వరుసగా నెరవేర్చి ప్రక్రియలోనే
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి-
- ముగ్గుల ముగ్గుల పోటీలలో పాల్గొని గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధానం చేసిన
- మెదక్‌ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 5**
కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో మహిళలకు మహాలక్ష్మ పథకం ప్రవేశపెట్టి వారి అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైనమెదక్ సిద్ధార్థ పాఠశాలలో ఏబి.ఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలను ఆయన బహుమతులను అందజేసి మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఎంతో ఇష్టమైన సంక్రాంతి



పండుగ వేళా ముగ్గుల పోటీ నిర్వహించడం సంతోషించే విషయమే కాకుండా గర్వ దగ్గ విషయం అన్నారు. మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా సమాజంలోని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని మహిళ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి వాగ్దానం ఆర్టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వ మహానుభావుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన కొనియాడారు . మహిళలకు ప్రభుత్వం మహాలక్ష్మ పథకం ద్వారా మహిళలు ఉచిత ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు ముగ్గుల పోటీలు గెలుపొందిన మహిళలకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ చౌదరి,ఎఎస్పీ మహేందర్, కాంగ్రెస్ పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు

తెలుగు-వెలుగు
మంగళవారం జనవరి 6, 2026

# కోరపల్లి గ్రామంలో చెక్‌పోస్ట్ ఏర్పాటు ఉ అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసే దిశగా కీలక చర్య

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 5**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో అక్రమ ఇసుక రవాణాను నియంత్రించేందుకు చెక్‌పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. గత కొంతకాలంగా ఈ ప్రాంతం మీదుగా పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తడంతో, వాటిని పూర్తిగా అడ్డుకునే ఉద్దేశంతో సంబంధిత అధికారులు ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చెక్‌పోస్ట్ ఏర్పాటు కావడంతో ఇకపై ఇసుక రవాణాకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.
కోరపల్లి గ్రామం జమ్మికుంట పట్టణానికి సమీపంలో ఉండటంతో, ఈ మార్గం ద్వారా వివిధ గ్రామాలు, పట్టణాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. ముఖ్యంగా రాత్రివేళల్లో







ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీలు నిర్బంధం లేకుండా రాకపోకలు సాగించడంతో గ్రామ రహదారులు ధ్వంసమవడం, ప్రజలకు ఇబ్బందులు కలగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో చెక్‌పోస్ట్ ఏర్పాటు కావడం స్థానిక ప్రజల్లో ఆశలు రేకెత్తిస్తోంది.
చెక్‌పోస్ట్ ఏర్పాటు అనంతరం జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ స్వయంగా అక్కడికి చేరుకుని చెక్‌పోస్ట్‌ను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా చెక్‌పోస్ట్ నిర్వహణ, సిబ్బంది విధులు, వాహనాల తనిఖీ విధానం, డాక్యుమెంట్ల పరిశీలన వంటి అంశాలను సవివరంగా సమీక్షించారు. ఇసుక రవాణాకు సంబంధించిన సరైన అనుమతులు, ఈ-పాస్‌లు లేకుండా ఏ వాహనం కూడా వెళ్లనివ్వకూడదని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణా వల్ల పర్యావరణానికి తీరని నష్టం జరుగుతోందని, నదులు, వాగులు, చెరువులు నాశనమవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని, వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చెక్‌పోస్ట్‌ను నిరంతరం కొనసాగిస్తూ, పగలు రాత్రి అనే తేడా లేకుండా తనిఖీలు చేపడతామని స్పష్టం చేశారు.
చెక్‌పోస్ట్ ద్వారా ఇసుక రవాణా గణనీయంగా తగ్గే అవకాశాలు ఉన్నాయని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటివరకు నిర్బంధం లేకుండా సాగిన అక్రమ రవాణాకు ఇకపై అడ్డుకట్ట పడుతుందని, గ్రామ రహదారులు సురక్షతంగా మారతాయని, ప్రజలకు నిద్ర లేని రాత్రులు తగ్గుతాయని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే ట్రాక్టర్లు, లారీలు అధిక వేగంతో వెళ్లడం వల్ల జరుగుతున్న ప్రమాదాలు కూడా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినందుకు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా నియంత్రించాలంటే చెక్‌పోస్ట్‌ను దీర్ఘకాలంగా కొనసాగించాలని, అవసరమైతే మరిన్ని పోలీసు బలగాలను నియమించాలని వారు కోరుతున్నారు. ప్రజల సహకారం ఉంటేనే అక్రమ రవాణాపై శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని కూడా వారు పేర్కొంటున్నారు.
మొత్తానికి కోరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ చెక్‌పోస్ట్ అక్రమ ఇసుక రవాణాపై కఠిన నియంత్రణ చర్యగా మారనుందని, జమ్మికుంట మండలంలో ఇసుక మాఫియాకు ఇది పెద్ద అడ్డంకిగా నిలుస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారు.

## కుంపులో విజయం సాధించిన అందోల్ విద్యార్థులు

**-మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ మురళి**




**తెలుగు వెలుగు, అందోలు (జనవరి 5)**
అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుంపులో విజయం సాధించారు. వారియర్ మార్చర్ ఆర్ట్స్ వంటి యుద్ధ క్రీడల్లో అమ్మాయిలు రాణించడంలో ఆత్మ స్థైర్యాన్ని తోపాటు జీవితంలో ఉన్నత విజయాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు దేవిదాస్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన మార్చల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా రాష్ట్రస్థాయి బెల్ట్ ఎగ్జామ్ లో అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు బెల్టు సర్టిఫికెట్ సాధించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మురళి, పిటి కృష్ణ, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల పై ముందస్తు సమావేశం



**తెలుగు వెలుగు, అందోలు (జనవరి 5)**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మునిసిపల్ సాధారణ ఎన్నికల నిర్వహణ కొరకు సోమవారం నాడు అందోల్ జోగిపేట మున్సిపల్ ఆఫీస్ లో ముందస్తు సమావేశం కమిషనర్ రవీందర్ నిర్వహించారు. ఓటరు డ్రాఫ్ట్ రోల్ ను మునిసిపల్ కార్యాలయములో విడుదల చేశారు. ఈ జాబితాలను తేదీ 05.01.2026 వరకు అభ్యతరాలను స్వీకరించుటకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నాడు మునిసిపల్ పరిధి లోని గుర్తింపు పొందిన రాజకీయ ప్రజా ప్రతినిధులతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## సిద్దిపేట మెడికల్ కాలేజీలో విషాదం.. హౌస్ సర్జన్ లావణ్య ఆత్మహత్య



సిద్దిపేట మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని లావణ్య ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన లావణ్య, సిద్దిపేట మెడికల్ కాలేజీలో 2020 బ్యాచ్ మెడిసిన్ విద్యార్థిని కాగా, ప్రస్తుతం హౌస్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తోంది.
ఆత్మహత్య ఉద్దేశంతో లావణ్య పాయిజన్ ఇంజక్షన్ తీసుకున్నట్లు సమాచారం. తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ లావణ్య మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.
లావణ్య మృతికి గల కారణాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలాలతో పాటు సహచరుల సమాచారాన్ని కూడా పోలీసులు సేకరిస్తున్నారు.
మెడికల్ విద్యార్థిని మృతి ఘటనతో సిద్దిపేట మెడికల్ కాలేజీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## కారు ఢీకొని హెూంగార్డు దేవయ్య మృతి

**- హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**
**- కేసు నమోదు చేసి... దర్యాప్తు**





**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జిల్లా పోలీస్ కార్యాలయ సమీపంలోని క్రషర్ వద్ద వేగంగా వచ్చిన కారు, ఒక ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు నిర్ధారించారు. ?ఈ ప్రమాద తీవ్రతకు కారు అదుపుతప్పి రోడ్డుపై పల్టీలు కొడుతూ, బైకును ఢీకొట్టడంతో హెూంగార్డు దేవయ్య తల పగిలి అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద విషయం తెలియగానే జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, పట్టణ సిఐ కృష్ణలు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించిన ఎస్పీ, స్వయంగా పోలీస్ వాహనంలోనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. విధి నిర్వహణలో ఉంటూ తోటి ఉద్యోగిని కోల్పోవడంతో పోలీస్ శాఖలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మధు పడ్డ కలం కష్టానికి తగిన గుర్తింపు

**- భరోసా స్వచ్ఛంద సంస్థ**
**- ఖని ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు బొల్లం మధుబాబుకు ఘన సన్మానం**



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 05:**
గోదావరిఖని పట్టణానికి చెందిన బొల్లం మధుబాబు ఇటీవల ఏర్పడిన ప్రెస్ క్లబ్ గోదావరిఖని కార్యవర్గానికి చెందిన నియామకాల్లో భాగంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడుగా బొల్లం మధు బాబు నియమితులైన సందర్భంగా సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు భరోసా నసీమ, పల్లికొండ రాజేష్ శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి సతీసమేతంగా శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్ని రోజులుగా బొల్లం మధుబాబు పడ్డ తన కలం కష్టానికి ప్రెస్ క్లబ్ బృందం గుర్తించి కార్యవర్గ సభ్యుడుగా నియమించడం ఆయన ప్రతిభకు నిదర్శనమని, రాబోయే రోజుల్లో ఉన్నతమైన స్థానాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భరోసా సంస్థ నిర్వాహకులతో పాటు గున్నాలా శ్రీను, బింగి నరేష్, ధర్మాజీ సాయి, మేడి రాజయ్య, పల్లికొండ నిహాల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోల క్యాలెండర్

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరణ**






**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి ఐదు**
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా , పట్టణ శాఖల ఆధ్వర్యంలో ముద్రించిన టీఎన్జీవోల క్యాలెండర్ఉ2026ను జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, నాలుగో తరగతి ఉద్యోగులు సహా ఉద్యోగ వర్గాలన్నిటికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో ఉద్యోగులు మరింత నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంఘము లక్ష్మణరావు, టిజీఓల అధ్యక్షఉకార్యదర్శులు మడిపల్లి కాళీ చరణ్, అరవింద్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, హరికృష్ణ, గూడ ప్రభాకర్ రెడ్డి, సందీప్ రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గంగార రమేష్, పోలు కిషన్, నాగరాజు పాల్గొన్నారు.
అలాగే పట్టణ అధ్యక్షఉకార్యదర్శులు మారుపాక రాజేష్ భరద్వాజ్, సుమంత్రావు వాస్తవిక గౌడ్, శ్రీమాన్ రెడ్డి, శారద, సబితా, సునీత, సరిత, హరిప్రియ, శైలజ, సుస్మిత, గోవింద పతి శ్రీనివాస్, లవ కుమార్, కమలాకర్, కొండయ్య, అష్గర్, కడియం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, గిరిధర్ రావు, ఏవి రాజేశ్వరరావు వంశీ భీమ్రావు, కర్ణాకర్, రాజ మల్లయ్య, నారాయణ, పాండు, పవన్, లైసెన్స్ సర్వేయర్లు జగన్ తదితరులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామి సన్నిధిలో శివ స్వాముల దీక్షలు

**- దీక్ష చేపట్టిన 200 మంది శివ భక్తులు**





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమయిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శివ దీక్షలు ప్రారంభమయ్యాయి. శివ స్వాముల ఓం నమశ్శివాయ నామస్మరణతో భీమేశ్వర ఆలయం మార్మోగింది. ఆలయంలోని అభిషేక మండపంలో ఆలయ అర్చకుల అధ్వర్వంలో దాదాపు 200 మంది శివ భక్తులు శివుడి మాలధారణ ధరించారు. నుదుటన, విభూతి కుంకుమ ధరించిన శివ స్వాములకు అర్చకులు రుద్రాక్ష శివమాల ధారణ చేశారు. ప్రతి యేట శివరాత్రి ముందు శివుడి మలధారణ చేసి, శివరాత్రి నాడు లింగొద్భవ సమయంలో మాల విరమణ చేస్తారు. అయితే దాదాపు 32 సంవత్సరాల నుండి వేములవాడ రాజన్న క్షేత్రంలో ప్రతియేటా శివుడి మాల వేసుకోవడం అనవాయితీగా వస్తోంది. మానవుడు భగవత్ దీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి, సిరి సంపదలు, సుఖ సంతోషాలు కల్గుతాయని భక్తుల విశ్వాసం. దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష లయకారుడైనా శివుడి రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకం. అందుకే శుభకరుడైన మహాశివుడిని భక్తులు కొలుస్తారు.

## నర్సాపూర్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలకు శ్రీరామ్ గ్రూప్ ఆఫ్ కంపెనీ సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**- ప్రారంభించిన శ్రీరామ్ కి గ్రూప్ కంపెనీ యాజమాన్యం రాధాకృష్ణ సాయి**





**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 5**
మెదక్ జిల్లానర్సాపూర్ మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రామ్ కి గ్రూప్ ఆఫ్ కంపెనీ సహకారంతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను స్థానిక మాజీ కౌన్సిలర్ తో కలిసి రామ్ కి గ్రూప్ ఆఫ్ కంపెనీ యాజమాన్యం రాధాకృష్ణ సాయి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుద్ధమైన త్రాగునీరు విద్యార్థులకు అందించడం వల్ల ఆరోగ్యంగా ఉండి చదువులో రాణిస్తారని, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థి విద్యార్థులుబడుగు బలహీన వర్గాల విద్యార్థులు దీన్ని ఉపయోగించుకుని చదువులో రాణించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు కలుషితమైన నీటిని తాగి మనవరాజ్యాలకు గురి కావద్దని ఉద్దేశంతోనే ప్రభుత్వ పాఠశాలలో మా సంస్థ నుండి స్వచ్ఛమైన నీరును తాగాలని ఉద్దేశంతోనే తమ సంస్థ ద్వారా పలు పాఠశాలల్లో నీటి ప్లాంటేషన్లను ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు విద్యార్థిని విద్యార్థులు రోజుకు నాలుగు ఐదు లీటర్ల నీటిని తాగితే ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు
పాఠశాలప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన రామ్ కి గ్రూప్ కంపెనీ యాజమాన్యానికి ఏర్పాటు చేయడానికి సహకరించిన మాజీ కౌన్సిలర్ రమేష్ యాదవ్ అభినందిస్తూ పత్రిక ముఖంగా కృతజ్ఞతలు. తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలోజూ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్, ఉపాధ్యాయులు వీరేశం సుచరిత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## 44వ డివిజన్ ప్రజలకు సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడు

**- పోయిలా సతీష్**



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 05:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ తనకు కుటుంబంలాంటిదని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని 44వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పోయిలా సతీష్ అన్నారు. మాటలకే పరిమితం కాకుండా చూపించే సేవే తన రాజకీయ పునాదని ఆయన పేర్కొన్నారు.
డివిజన్‌లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాలని ఆయన స్పష్టం చేశారు.
డివిజన్‌లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. వృద్ధులు గౌరవంగా జీవించాలి, మహిళలు భద్రంగా ఉండాలి, యువతకు సరైన మార్గదర్శనం ఉండాలి, పేద కుటుంబాలకు అండగా నిలవాలి అనే ఆలోచనతోనే ప్రతి రోజూ ప్రజల మధ్యనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 44వ డివిజన్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు పోయిలా సతీష్ తెలిపారు. పార్టీల గుర్తులకన్నా ప్రజల నమ్మకమే తన బలమని, ప్రజల ఆశీస్సులు, సహకారంతో విజయం సాధించి డివిజన్ అభివృద్ధికి నిజాయితీగా పని చేస్తానని ఆయన మాటిచ్చారు.

## మైనార్టీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని 9వ వార్డు సుభాష్ నగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్ పాషా సోదరుడు సయ్యద్ సాదిక్ పాషా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, మారం కుమార్, నాయకులు మ్యాకల రవి, అంజద్ పాషా, వాసాల శ్రీనివాస్, మాడిశెట్టి కృపాల్, పోతు అనిల్, సయ్యద్ ఉమర్, మంతెన సంతోష్, రఫిక్, అసద్, అబ్బు, రిజ్వాన్, షాకీర్ పాష తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు గూడెల్లి తిరుపతిరెడ్డి బెంచీల అందజేత..



**తెలుగు వెలుగు -భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మల్లారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన గూడెల్లి తిరుపతిరెడ్డి స్వంత ఖర్చులతో తన తండ్రి దివంగత గూడెల్లి వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యార్థం 60 వేల రూపాయలతో కొనుగోలు చేసిన 15 బెంచీలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గూడెల్లి కల్పన, మండల విద్యాధికారిణి సునీతారాణి, హెడ్మాస్టర్ యాదగిరి, ఉప సర్పంచ్ గోపగోని సుమన్, వార్డు సభ్యులు చింతరాజు, గాలిబు తిరుపతి, రంగు రజిత, ఏదునూరి శ్రీధర్, అన్నెబోయిన పద్మ, కన్నెబోయిన రమేష్, దేగల శ్రీధర్, నాగిళ్ల సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 32ఆవులను గోశాలకు తరలించిన

**- విశ్వ హిందూ పరిషత్ గోరక్షక ప్రముఖ్ దేవులపల్లి నవీన్**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 5**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో డిసెంబర్ 29 న హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి గ్రామానికి చెందిన జక్కుల ఓదెలు మెట్లపెల్లి గ్రామం నుండి ధర్మరాజు పల్లెకు తరలించే క్రమంలో గమనించిన వావిలాల ప్రజలు అనుమానం రావడంతో జమ్మికుంట మండలం గోరక్ష ప్రముఖ్ దేవులపల్లి నవీన్ కి సమాచారం అందించగా వెంటనే స్పందించిన నవీన్ వావిలాలకు చేరుకొని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై అందే సతీష్ అక్కడికి చేరుకుని విచారించగా ఓదెలు తను పెంచుకొనుటకు కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన సంగని సంపత్ వద్ద విక్రయించానని వాటిని పెంచుకొనుటకు తీసుకెళుతున్నానని చెప్పగా అక్కడి గ్రామస్తులు వాటిపై అనుమానం ఉందని ఎస్ఐకి తెలపగా గ్రామంలో ఉన్న గౌడ సంఘ భవనంలోని స్థలంలో వాటిని ఉంచి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఓదెలపై కేసు నమోదు చేసి ఆవులను భూపాలపల్లి గోశాలకు నవీన్ ఆధ్వర్యంలో పోలీసులు తరలించారు. ఈ సందర్భంగా దేవులపల్లి నవీన్ మాట్లాడుతూ ఈ ఆవుల సమాచారం అందించిన గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ కు గ్రామ ప్రజలకు ముఖ్యంగా పోలీస్ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆవులను పెంచుకోవడానికి తప్ప క్రయవిక్రయాలను చేయడం చట్టరీత్యా నేరమని ఈ సందర్భంగా నవీన్ తెలియజేశారు.

వీరి వెంట గంధం అంజి, చిలుక రాజు, బిసాడి రాజు, కౌశిక్, వీరగోని రాజయ్య , జెసిబి సదానందం, రాజేందర్, సందీప్, జయకర్, కొండ హరీష్, రాగల్ల మహేష్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అప్పాల బీమా శంకర్ మృతి బాధాకరం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ శర్మ మృతి బాధాకరమని, ఆయన మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి సేవలో నిత్యం నిమగ్నమై, భక్తులలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించిన మహోన్నత వ్యక్తి మనల్ని విడిచి వెళ్లడం తీరని లోటని ,వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు విప్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు దూరం.. ప్రతి ప్రయాణం సురక్షతం..

**- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్**
**- ట్రాఫిక్ రూల్స్, భద్రతపై విద్యార్థులకు అవగాహన**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 05:**



రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో రంగంపల్లి లోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత, సేఫ్టీ చర్యలు, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ట్రిపుల్ డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం అని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరి వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై స్పష్టంగా అవగాహన కల్పించారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించవచ్చని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని, వాటిని తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసి రోడ్డు భద్రతకు తోడ్పడాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టం తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ సూచించారు. సురక్షత డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రతి ఒక్కరూ తమ గమ్యానికి సురక్షతంగా చేరుకోవచ్చని ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అనిల్, ఎస్ ఐ రవీందర్, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# అందరివాడు కు ఆత్మీయ సన్మానం..

**- ఆర్యవైశ్య మహాసభ వేదికగా సేవా సంకల్పం**
**- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తికి సత్కారం**





**తెలుగు వెలుగు -ఖమ్మం:**

ఖమ్మం గుట్టల బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం, అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య సమాజానికి చెందిన నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభకు విశేష ప్రాధాన్యత లభించింది. ఐక్యతే బలమనే భావన సమావేశమంతా ప్రతిధ్వనించింది. సమావేశంలో ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ ఆర్యవైశ్య చైర్మన్లు, వార్డు సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్, జూబ్లీ క్లబ్, వివిధ దేవాలయాల పాలకవర్గాలకు ఎన్నికైన ఆర్యవైశ్య ప్రతినిధులను వేదికపై ఘనంగా సత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రయోజనాలకంటే సమాజ హితానికే ప్రాధాన్యం ఇవ్వాలని, సమిష్టి కృషితోనే ఆర్యవైశ్య సమాజానికి గౌరవం పెరుగుతుందని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తిను ఆహ్వానించి, ః అందరి వాడుః గా గుర్తింపు పొందిన ఆయనను సభ వేదికపై ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. నిష్పక్షపాత జర్నలిజంతో ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి స్వరంగా నిలుస్తున్న ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. బాధ్యతాయుతమైన మీడియా ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరిపారు. సేవా కార్యక్రమాల విస్తరణ, యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం, సాంస్కృతిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగాలని తీర్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# మన ఎజేండా ...మన లక్ష్యం రామగుండం మేయర్ పీఠం...

**- కాంగ్రెస్ పాలనను ప్రజాలంతా అస్యహించుకుంటున్నారు**
**- కమీషన్లు... కుల్చుడు ఎమ్మెల్యే కు కాంగ్రెస్ శ్రేణుల దినచర్యగా మారింది**
**- మైసం కాంగ్రెస్ డి.ఎన్.ఏలోనే ఉంది**
**- బీ.ఆర్.ఎస్ పార్టీ జెండా ఎగరవేయాడమే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలి**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 05:**

మన ఎజెండా... మన లక్ష్యం రామగుండం కార్పోరేషన్ మేయర్ పీఠం... రామగుండం నియోజకవర్గ గులాబీ సైనికులంతా బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని పట్టణం అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్లో రామగుండం నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అబద్దాలు మైస పూరిత హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ని ప్రజలంతా అస్యహించుకుంటున్నారని అన్నారు. రామగుండం నియోజకవర్గం లో గత రెండు సంవత్సరాలుగా కుల్చివేతలు కమీషన్లు ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నేతలకు దిన్యచర్యగా మారిందన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడూ వారికి పరిపాటిగా మారిందన్నారు. రామగుండం కార్పోరేషన్ ప్రజలంతా కాంగ్రెస్ మైసాపూరిత పాలనకు చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారులు దుకణాలు కుల్చి వారిని రోడ్డుపారేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందన్నారు.
రెండేళ్లలో కూల్చివేతలు, విధ్వంసాలపై ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. రామగుండం నగర పాలక సంస్థలో ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేసేందుకు సిద్దంకావాలన్నారు. రోజుకో డివిజన్ చొప్పున బస్తీబాట ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రజలను జాగృతం చేయనున్నమని తెలిపారు. రెండేళ్లలో రామగుండం కార్పొరేషన్లో జరుగుతున్న కూల్చివేతలు, విధ్వంసా లపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే ఎజెండాగా బీఆర్ఎస్ శ్రేణులు కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచార హస్తంగా మార్చుకోవాలన్నారు. అర్ధరాత్రి కూల్చివేతలు, విధ్వంసాలతో ప్రజల ఆస్తులకు రక్షణ, భద్రత లేకుండా పోయిందన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో కార్పొరేషన్లో జరిగిన అభివృద్ధి, గడప గడపకు సంక్షేమ పథకాలు, కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్, సిమ్స్ కళాశాల అభివృద్ధి, ప్రతి డివిజన్కు మెరుగైన రోడ్లు తదితర వాటిని ప్రజల్లోకి తీసుకువేళ్లాలన్నారు. రామగుండం ఎమ్మెల్యేగా తాము ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశామని దశాబ్దాల కళ మెడికల్ కళాశాలను గోదావరిఖని తీసుకువచ్చిన తమది బీ.ఆర్.ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. సోషల్ మీడియా లో బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు మరింత యాక్టివ్ గా ఉండాలని బీ.ఆర్.ఎస్ పార్టీని మన నాయకులు కేసీఆర్, కేటీఆర్ ని కించపరిచే విధంగా మాట్లాడిన విడియో లు పెట్టినా వెంటనే స్పందించి తిప్పికోట్టాలని సూచించారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కి గెలుపే లక్ష్యంగా మనమందరం పని చేయాలన్నారు. అనంతరం ఇటివల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపోందిన ప్రజాప్రతినిధులను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి, కౌశిక హరి, మిర్యాల రాజి రెడ్డి, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, నడిపెల్లి మురళీధర్ రావు, గోపు అయులయ్య యాదవ్, మాజీ జడ్పీటీసి అముల నారాయణ, మాజీ కార్పోరేటర్లు పాముకుంట్ల భాస్కర్, బోడ్డు రవీందర్, కల్వచర్ల కృష్ణవేణీ, బాదే అంజలి, మందల కిషన్ రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, తోట వేణు, మేకల సమ్మయ్య యాదవ్, చెలకలపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, కౌటం బాబు, కాల్వ శ్రీనివాస్, జె.వి రాజు, ముదాం శ్రీనివాస్ రవీందర్, బోడ్డుపల్లి శ్రీనివాస్, కోల సంతోష్ గౌడ్, సర్పంచ్ అముల పెద్ద శ్రీనివాస, ఉప సర్పంచ్ కరవేద స్రవంతి, శ్రీనివాస్ రెడ్డి, మేతుకు దేవరాజ్, దొమ్మేటి వాసు, బుర్ర వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి, నూతి తిరుపతి, ఆర్శనపల్లి శ్రీనివాస్, నీరటీ శ్రీనివాస్, గుంపుల లక్ష్మి, శంకర్ గౌడ్, జక్కుల తిరుపతి, సింహచలం రత్నాకర్, రాకం వేణు, తోకల రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, పిల్లి రమేశ్, కొలిపాక శరణ్య, మధుకర్ రెడ్డి, కోడి రామకృష్ణ, సట్టు శ్రీనివాస్, జిట్టవేన ప్రశాంత్, యాసర్ల తిమ్మెతి, ఇరుగురాళ్ల శ్రావన్, పల్లే శ్రీనివాస్, గుర్రం పద్మ, రమ్య, సూజాత తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలపై మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ విస్తృత తనిఖీలు

**- స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకై కట్టుదిట్టమైన ఏర్పాట్లు**





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట:జనవరి 5**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో త్వరలో నిర్వహించనున్న ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, న్యాయంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా నిర్వహించాలనే లక్ష్యంతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సోమవారం వార్డుల వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన పోలింగ్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ వంటి ప్రతి అంశాన్ని స్వయంగా పరిశీలిస్తూ ముందస్తు ఏర్పాట్లను సమీక్షంచారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రాణం వంటివని, ప్రతి ఓటరు భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే పోలింగ్ కేంద్రాల తనిఖీ చేపట్టామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన సందర్భంగా ప్రతి కేంద్రంలో మౌలిక వసతుల లభ్యతపై కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, సరిపడా వెలుతురు, ఓటర్లకు నీడ కల్పించే ఏర్పాట్లు, వృద్ధులు, వికలాంగులకు అనువుగా ర్యాంపులు, వీల్‌చెయిర్ సౌకర్యం, మహిళలు, పురుషుల కోసం వేర్వేరు మరుగుదొడ్లు ఉన్నాయా లేదా అనే అంశాలను క్షణ్ణంగా పరిశీలించారు. ఎక్కడైనా లోపాలు కనిపిస్తే వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు, హోంగార్డ్ సిబ్బంది ఏర్పాటు, సీసీ కెమెరాల అమరిక వంటి అంశాలపై చర్చించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన స్ట్రాంగ్ రూంలను కూడా కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈవీఎంలు, వీవీప్యాట్లను భద్రంగా నిల్వ చేసే స్ట్రాంగ్ రూంల భద్రత, తాళాలు, సీలింగ్ విధానం, సీసీ కెమెరాల ద్వారా 24 గంటల నిఘా, పోలీస్ గార్డ్ ఏర్పాటు వంటి అంశాలను సమీక్షంచారు. స్ట్రాంగ్ రూంల వద్ద రాజకీయ పార్టీల ఏజెంట్లకు కేటాయించే ప్రదేశాలు, వారి భద్రతకు తీసుకునే చర్యలపై కూడా అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

అలాగే ఎన్నికల అనంతరం జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియపై కూడా కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. కౌంటింగ్ జరిగే హాళ్ల విస్తీర్ణం, భద్రతా ఏర్పాట్లు, అధికారులు, సిబ్బంది కూర్చునే విధానం, రాజకీయ పార్టీల ఏజెంట్లు, మీడియాకు కేటాయించే ప్రాంతాలు, ప్రవేశఉనిష్క్రమణ మార్గాల ఏర్పాట్లను క్షణ్ణంగా పరిశీలించారు. కౌంటింగ్ సమయంలో గందరగోళానికి తావు లేకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 30 వార్డులలో ఏర్పాటు చేసిన 60 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పరిశీలించినట్లు కమిషనర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండేలా అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో కమిషనర్ వెంట టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్‌లతో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కమిషనర్ సూచించారు.

మొత్తంగా ఈ తనిఖీలు జమ్మికుంటలో ఎన్నికల నిర్వహణపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు మున్సిపల్ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా స్పష్టమైంది.

# డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే తెలపండి

**- వేములవాడ మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్, డ్రాఫ్ట్ వార్డ్ వైజ్ పోలింగ్ స్టేషన్లపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు రూపంలో ఈనెల 9 వరకు సాయంత్రం 5గంటల లోపు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని వేములవాడ మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ఎలక్షన్ కమిషన్, రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు,డ్రాఫ్ట్ వార్డు వైజ్ పోలింగ్ స్టేషన్ పై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాకాల అభయారణ్యంలో ఘనంగా జాతీయ పక్షుల దినోత్సవం

- పక్షుల పరిరక్షణపై పాఠశాల విద్యార్థులకు అవగాహన
- వరంగల్ అటవీ శాఖ మరియు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం





**తెలుగు వెలుగు-పాకాల, నర్సంపేట:** జాతీయ పక్షుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పాకాల అభయారణ్యంలో వరంగల్ అటవీ శాఖ మరియు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ (ఒల్స్) సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు పక్షులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల అభయారణ్యంలోని పక్షుల జీవవైవిధ్యం, వాటి ఆవాసాల పరిరక్షణ మరియు స్థానిక జీవజాతుల విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు.

**వలస పక్షుల రాక:**
ప్రతి ఏటా శీతాకాలంలో పాకాల సరస్సుకు విదేశాల నుండి వచ్చే వివిధ రకాల వలస పక్షుల గురించి మరియు పాకాల సరస్సు యొక్క పర్యావరణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల భాగస్వామ్యం: ఈ కార్యక్రమంలో నర్సంపేటలోని మదర్స్ ల్యాండ్ పాఠశాలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**పుస్తక పంపిణీ:**
పక్షుల పట్ల ఆసక్తిని పెంచేందుకు విద్యార్థులకు ఃబర్డ్స్ ఆఫ్ తెలంగాణః అనే ఛాయాచిత్రాల పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రకృతిలో పక్షుల పాత్ర అత్యంత కీలకమని, వాటి ఆవాసాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. భావి తరాలకు పర్యావరణంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ అధ్యక్షులు ఇందారం నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చెలుపూరి శ్యామ్ సుందర్ శర్మ, సంయుక్త కార్యదర్శి పిట్టల రవిబాబు, అటవీశాఖ అధికారి ధర్మ, పాఠశాల ఉపాధ్యాయులు మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై రాజకీయ పార్టీలతో కీలక సమావేశం

- ప్రజాస్వామ్య పునాదైన ఓటు హక్కు రక్షణకే ప్రాధాన్యం





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట: జనవరి 5**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో ఓటర్ జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ అంశంపై పలు రాజకీయ పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా, ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యతతో సాగింది.
ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ, ఓటర్ జాబితా అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, అందులో చిన్న తప్పు కూడా ఎన్నికల ప్రక్రియపై తీవ్ర ప్రభావం చూపుతుందని స్పష్టం చేశారు. అందుకే రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి వార్డులో డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల నుంచి అందిన అభ్యంతరాలు, ఫిర్యాదులన్నింటినీ పరిగణనలోకి తీసుకొని పునఃపరిశీలన చేస్తున్నామని వెల్లడించారు.
ప్రతి అర్హుడైన ఓటరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని, అదే సమయంలో అనర్హుల పేర్లు జాబితాలో ఉండకుండా తొలగించే చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. డూప్లికేట్ ఓట్లు, చిరునామా లోపాలు, మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు తరలిపోయిన ఓటర్ల వివరాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ఈ విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి, పూర్తి స్థాయి నివేదికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు.
సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఓటర్ జాబితాలోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని వార్డుల్లో అర్హుల పేర్లు తొలగిపోయాయని, మరికొన్ని చోట్ల అనర్హుల పేర్లు నమోదు అయ్యాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి తమకు అందిన ఫిర్యాదులను అధికారికంగా కమిషనర్‌కు వివరించారు.
దీనిపై స్పందించిన కమిషనర్ మహమ్మద్ అయాజ్, అన్ని అభ్యంతరాలను నమోదు చేసుకొని నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకతే ముఖ్యమని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మాత్రమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఓటర్ జాబితా తుది ప్రచురణకు ముందు ప్రతి సమస్యను సరిదిద్దేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.
ఈ కీలక సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలు, సూచనలు వ్యక్తం చేశారు.
మొత్తంగా ఈ సమావేశం ఓటర్ జాబితా శుద్ధి ప్రక్రియకు మరింత వేగం చేకూర్చడంతో పాటు, రానున్న ఎన్నికలు న్యాయంగా, స్వచ్ఛంగా నిర్వహించేందుకు దోహదపడుతుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడ్డాయి. ప్రజల ఓటు హక్కును కాపాడటంలో మున్సిపల్ యంత్రాంగం పూర్తి బాధ్యతతో ముందుకు సాగుతుందని కమిషనర్ మరోసారి స్పష్టం చేశారు.

# మేక సమ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక జనవరి 5**
వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన నా ఆత్మీయులు మ్యాక సమ్మయ్య ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందడం కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులందరినీ తీవ్రంగా కలిచివేసింది. సాదాసీదా జీవితం గడుపుతూ, అందరితో మమేకమై జీవించిన సమ్మయ్య అకాల మరణం గ్రామానికి తీరని లోటుగా మారిందని ప్రతి ఒక్కరూ విచారం వ్యక్తం చేస్తున్నారు.
ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామానికి చేరుకొని మ్యాక సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. శోకసంతప్తులైన కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, ఈ కఠిన సమయంలో మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యుల కన్నీళ్లను తుడుచుతూ, తమ బాధను పంచుకున్నారు. సమ్మయ్య మరణం పట్ల ఎమ్మెల్యే తీవ్ర సంతాపం తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, మ్యాక సమ్మయ్య గ్రామంలో మంచి పేరు గడించిన వ్యక్తి అని, అందరితో స్నేహపూర్వకంగా మెలిగేవారని గుర్తుచేశారు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడంలో ముందుండే వ్యక్తిగా ఆయనను గ్రామస్తులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం కుటుంబానికి మాత్రమే కాకుండా, గ్రామానికే తీరని లోటని పేర్కొన్నారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట మండలం మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్, వీణవంక మండలం ఎంపీపీ తిరుపతి రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. అందరూ కలిసి సమ్మయ్య కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.
పరామర్శ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్న నాయకులు, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తామంతా కలిసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామం మొత్తం వారి వెంటే ఉందని, ఈ కష్ట సమయంలో కుటుంబం ఒంటరిగా లేదని భరోసా కల్పించారు. గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా హిమ్మత్‌నగర్ గ్రామంలో కొంతసేపు విషాద వాతావరణం నెలకొంది. ప్రతి ఇంట్లోనూ సమ్మయ్య మరణంపై చర్చ జరుగుతూ, ఆయనతో గడిపిన అనుభవాలను గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. సమ్మయ్య సేవలు, ఆయన మంచితనం తరతరాలకు గుర్తుండిపోతాయని పలువురు భావోద్వేగంగా తెలిపారు.
అంతిమంగా మ్యాక సమ్మయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడు వారి కుటుంబానికి ఈ అపారమైన దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని అందరూ ప్రార్థించారు. సమ్మయ్య కుటుంబానికి న్యాయం, భరోసా కల్పించడంలో ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ముందుంటారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సింగరేణి డ్రెస్ కోడ్ లో..
## 11 ఇన్ క్లైన్ గనిని సందర్శించిన పెద్దపల్లి ఎంపీ




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 05:**
రామగుండం సింగరేణి ఏరియా గోదావరిఖని 11 ఇన్ క్లైన్ బొగ్గు గనిని సింగరేణి డ్రెస్ కోడ్ లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించారు. ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్, సింగరేణి అధికారులు ఎంపీ వంశీకృష్ణకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. బొగ్గు గని లోనికి (అండర్ గ్రౌండ్) వెళ్లి పని స్థలాలను పరిశీలించారు. గని ఆవరణలోని దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సింగరేణిలో నెలకొన్న సమస్యలను సింగరేణి కార్మికులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను మినహాయింపు, మెడికల్ బోర్డు ఏర్పాటుపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో ఇప్పటికే మాట్లాడడం జరిగింది, మరో మారు వారి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. సింగరేణి విశ్రాంతి కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ వచ్చేలా పార్లమెంటులో ప్రస్తావించడం జరిగిందని, ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సీతారామన్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. పార్లమెంట్లో అవకాశం వచ్చినప్పుడు సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడటం జరుగుతుందని, కార్మికుల సొంతింటి కల నెరవేరేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తానని, మారుపేరుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా మహిళ కార్మికుల ఎలాంటి సమస్యలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు చేపడుతున్నామని, సింగరేణి కార్మికుల రక్షనే ధ్యేయంగా సేఫ్ అండ్ సేఫ్టీ రక్షణ చర్యలు పాటించాలని సింగరేణి అధికారులకు సూచించారు.

# చిరు వ్యాపారికి గొడుగు అందజేత

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 05:**



భరోసా స్వచ్ఛంద సంస్థ ద్వారా దాతలు మొలుగూరి వాణి శ్రీనివాస్ యూఎస్ఏ సహకారంతో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారం టిఫిన్ చేసుకుని ఉపాధి పొందుతున్న అంజద్ సౌకర్యార్థం పలువురు ప్రముఖుల మధ్య టిఫిన్ సెంటర్ నిర్వాహకుడికి అండగా భరోసాగా ఉండాలని మంచి ఆలోచనతో గొడుగు అందజేసి వారి చిరు వ్యాపారశీ అభివృద్ధిలోకి రావాలని కోరారు. భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ అమెరికాలో నివాసం ఉంటున్న వాణి శ్రీనివాస్ దంపతులు మాతృ దేశశీ మీద ప్రేమతో నిస్సహాయులకు అండగా ఉండాలనే సేవా దృక్పథంతో గొడుగు బహుకరించిన సందర్భంగా వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. లబ్ధిదారుని తరఫున అలాగే భరోసా స్వచ్ఛంద సంస్థ తరఫున శ్రీవాణి శ్రీనివాస్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని అన్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

- కలెక్టర్ స్నేహ శబరీష్



**తెలుగు వెలుగు-భీమదేవరపల్లి:** జాతరలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్ అన్నారు. హనుమకొండ జిల్లా కొత్త కొండ వీరభద్ర స్వామిని ఆమె సోమవారం దర్శించుకున్నారు. అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు రాబోయే మకర సంక్రాంతి సందర్భంగా కొత్త కొండలో జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదన్నారు. ఏవైనా ఇబ్బందులు జరిగితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీస్, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, ఎండోమెంట్, గ్రామీణ నీటి సరఫరా, ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాట్లపై ముందస్తుగా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత సర్పంచ్ సిద్ధమల్ల రమ రమేష్ లతోపాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సోమవారం సిరిసిల్ల ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ లో 200 మంది హెవీ వెహికల్ డ్రైవర్స్, ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి లక్ష్మణ్, మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి రజని, పృధ్విరాజ్ వర్మ, ఆర్టిఏ మెంబెర్ సంగీతం శ్రీనాథ్ పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విశ్రాంత స్థానాచార్యులు మృతి



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి విశ్రాంత స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ శర్మ అనారోగ్యంతో మృతి చెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. స్వామివారి సేవలో నిత్యం నిమగ్నమై, భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించిన అప్పాల భీమాశంకర్ శర్మ వేములవాడ క్షేత్ర సంప్రదాయాలను, ఆగమ శాస్త్ర పద్ధతులను కాపాడటంలో ఎనలేని కృషి చేశారు. ఆయన మృతి వేములవాడకు తీరని లోటును మిగిల్చింది. భీమాశంకర్ మృతి పట్ల వేములవాడకు చెందిన ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఆలయ అర్చకులు, భక్తులు తీవ్ర సంతాపం తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో ఘన విజయం సాధించిన ఎ.ఎన్.సి,జాన్సన్,కోరా విద్యార్థులు

**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 5**



జనవరి 4వ తేదీన రెడ్డి ఫంక్షన్ హాల్లో,సీతారాంపూర్ లో నిర్వాహించిన ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో నగరానికి చెందిన AN.C కోర జాన్సన్ పాటశాలకు చెంధిన రిత్విక్ సాయి,బవిత్ సాయి,వరుణ్ సాయి,సహస్ర,బింధుశ్రీ,,తనుప్రియ, సాన్విక తగిన ప్రతిభ కనభరచి వివిధ విభాగాలలో పథకాలు,సర్టిఫికెట్లు సాధించారు. పాటశాల యాజమాన్యం చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి విద్యార్థుల యొక్క ప్రతిబకి మెమెంటోలు పుష్పగుచ్ఛంతో సత్కరించారు. మహిపాల్ రెడ్డి మాట్లాడుతు కరాటే విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుంధని , ధేహధారుఢ్యాన్నీ పెంచుతుంధని పెర్కొన్నారు .ముందు ముందు మరెన్నో విజయాలు సాధించాలని అభిలషించారు. విద్యార్థులని ప్రోత్సహించిన తల్లితండ్రులని పాటశాల యజమాన్యం శుభకాంక్షలు తేలియచేసారు.ఈ కార్యక్రమము నిర్వాహించిన సురభి వేణుగోపాల్ విద్యార్థుల ప్రతిభకి అభినందనలు తెలియజేసారు.



## విదేశాల్లో ద రాజాసాబ్ మేనియా
## విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల అమ్మకాలు

ప్రభాస్ హీరోగా,దర్శకుడు మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'ది రాజాసాబ్' ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సంచలనాలకి సంబంధించిన సంకేతాలు ఇస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ మూవీకి విదేశీ మార్కెట్లలో అడ్వాన్స్ బుకింగ్‌లు బలంగా ప్రారంభమయ్యాయి. ప్రభాస్ క్రేజ్‌కు మరోసారి నిదర్శనంగా, ఉత్తర అమెరికాలో ఇప్పటివరకు 17,500కు పైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. అలాగే యూకే మార్కెట్‌లో కూడా 17,500కు పైగా ప్రీ–సేల్స్ నమోదు కావడం విశేషం. 2026 జనవరి 8న ప్రారంభమయ్యే ప్రీమియర్ షోలకే ఇంత భారీ స్పందన రావడం, సినిమా ఓవర్సీస్‌లో బలమైన ఓపెనింగ్ రాబోతుందనే సంకేతాలను ఇస్తోంది. దర్శకుడు మారుతి ఈ సినిమాను దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి తెరకెక్కించినట్టు సమాచారం. పూర్తి స్థాయి ఎంటర్‌టైన్‌మెంట్, కామెడీ, ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో పాటు ప్రభాస్‌ను సరికొత్తగా చూపించాలనే లక్ష్యంతో ఈ సినిమా రూపొందించబడింది. 'బాహుబలి', 'సలార్' లాంటి ఇంటెన్స్ పాత్రల తర్వాత ప్రభాస్‌ను లైట్ హార్టెడ్, ఫుల్ ఎంటర్‌టైనర్‌లో చూడాలన్న అభిమానుల ఆశలను 'ది రాజాసాబ్' తీర్చబోతుందనే అంచనాలు ఉన్నాయి.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జి. విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 'ది రాజాసాబ్' సినిమాను తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ప్రభాస్‌కు ఉన్న మార్కెట్‌ను పూర్తిగా వినియోగించుకునేలా మేకర్స్ రిలీజ్ ఎ÷–లాన్ చేస్తున్నారు. మొత్తానికి, అడ్వాన్స్ బుకింగ్‌లతోనే ఓవర్సీస్‌లో హీట్ పెంచుతున్న 'ది రాజాసాబ్'? సంక్రాంతి రేసులో పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రభాస్ అభిమానులు మాత్రం ఈ సినిమాతో మరోసారి బాక్సాఫీస్ షేక్ అవుతుందని గట్టిగా నమ్ముతున్నారు.

## స్విమ్మింగ్ షూట్ కోసం నీళ్లలోనే ఉండిపోయా

**రాజాసాబ్ సినిమాపై మాళవికా మోహనన్**

సినీ ప్రియులకు పెద్ద పండగ సంక్రాంతి ఈ యేడాది 'ది రాజాసాబ్'తో మొదలుకానుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కానుంది. ఇప్పటికే పాటలు, ప్రచార చిత్రాలు ఆసక్తిని రెట్టింపు చేయగా తాజాగా మాళవికా మోహనన్ కొన్ని విషయాలు పంచుకున్నారు. 'నటీనటుల మధ్య సన్నివేశాలు బాగా రావాలంటే కెమిస్ట్రీ ముఖ్యం. ఈ చిత్రంలో ప్రభాస్‌కు, నాకు మధ్య చాలా సన్నివేశాలు ఉన్నాయి. ఇందులో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర. నా సోలో సీన్ ఒకదాన్ని మూడు రోజులు పెద్ద స్విమ్మింగ్‌పూల్‌లో షూట్ చేశారు. ఆ మూడు రోజులు దాదాపు రోజుకు 10 గంటలు నీళ్లలోనే ఉండాల్సి వచ్చింది. నామీద మొసలి దాడి చేస్తున్నట్లు నటించాల్సిన సీన్. ఒకవైపు చలికి చర్మం మొత్తం మొద్దుబారిపోతున్న ఫీలింగ్ కలిగేది. అదే సమయంలో మొసలి దాడి చేస్తున్నట్లు ఎక్స్‌ప్రెషన్స్ పెట్టాలన్నారు. ఆ నీళ్లు కూడా దారుణంగా ఉన్నాయి. అందరూ అందులోకి దిగి షూట్ చేస్తున్నారు. పెయింట్, కెమికల్స్, వాడిపారేసిన వస్తువులు అన్నీ అందులో ఉన్నాయి. ఆ నీటిలోనే 3 రోజులు షూట్ చేశాం. అదొక వింత అనుభవం' అని మాళవికా మోహనన్ అన్నారు. ఇకపోతే హారర్ ఫాంటసీ కామెడీ చిత్రంగా 'రాజాసాబ్' రానుంది. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదని దర్శకుడు మారుతి తెలిపారు. 15 ఏళ్ల తర్వాత ఆడియన్స్ వింటేజ్ ప్రభాస్‌ను చూస్తారని చెప్పారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కనిపించనున్నారు. సంజయ్‌దత్, బొమన్ ఇరాని, జరీనా వహబ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.






## మన శంకరవరప్రసాద్ గారు ట్రైలర్ విడుదల

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు మాట్లాడుతూ.. మొదట ఈ ట్రైలర్‌ను రామ్ చరణ్ చూశారని.. చూడగానే అద్భుతంగా ఉందని ప్రశంసించారని చెప్పారు. వెంకటేశ్ అతిథి పాత్రలో కనిపించనున్న ఈ సినిమాలో చిరు సరసన నయనతార అలరించనున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మన శంకరవరప్రసాద్‌గారు'. వెంకటేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆదివారం తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టచ్‌తో పాటు, చిరు అభిమానులు మెచ్చేలా యాక్షన్ హంగులను సినిమాకు జోడించినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోందిన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. భీమ్స్ సిసిరోలియో అందించిన పాటలు ఇప్పటికే అలరిస్తున్నాయి.

## ఎన్టీఆర్ లెవల్‌కు తగ్గట్లుగా
## ప్రశాంత్ నీల్ ప్లాన్

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్ హీరోగా సినిమా చేస్తున్నాడు అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అందుకే ఈ మూవీకి సంబంధించిన చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. ఈ సినిమాను పూర్తిగా ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కించాలని ప్రశాంత్ నీల్ గట్టిగా నిర్ణయించుకున్నారట. తన అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌కు కెరీర్‌లో మరిచిపోలేని బ్లాక్‌బస్టర్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆయన ఎక్కడా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావడం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. చిన్న చిన్న డిటైలింగ్ వరకు కూడా పర్ఫెక్షన్ కావాలనే ఆలోచనతో ప్రతి సీన్‌ను తెరకెక్కిస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రి మూవీ మేకర్స్ సంస్థ కూడా దీనిని అత్యంత ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా తీసుకుంది. ఇటీవల నిర్మాత రవి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడం కూడా ఈ సినిమాపై క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పే ఉదాహరణగా మారింది. ఇటీవల హైదరాబాద్‌లో వేసిన భారీ



సెట్‌లో ఈ సినిమా కొత్త షెడ్యూల్ మొదలైంది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన పాత్రల మధ్య కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. అంతేకాదు, ఎన్టీఆర్‌తో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా ఈ షెడ్యూల్‌లోనే తెరకెక్కించనున్నట్లు సమాచారం. హైదరాబాద్ షెడ్యూల్ పూర్తయ్యాక ఎన్టీఆర్ మరోసారి విదేశాలకు వెళ్లనున్నారని తెలుస్తోంది. అక్కడ జరిగే షెడ్యూల్‌తో సినిమా టాకీ పార్ట్ దాదాపుగా పూర్తవుతుందని టాక్. గ్రాండ్ స్కేల్‌లో, భారీ యాక్షన్ ఎపిసోడ్‌లతో ఈ మూవీని ప్రేక్షకులకు ఓ విజువల్ ఫీస్ట్‌లా అందించేందుకు టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంటర్నేషనల్ లెవల్లో సెట్ అయ్యే కథకు ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారట. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ గత సినిమాల్లో హీరో ఎలివేషన్స్, మాస్ యాక్షన్‌కు పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో కేవలం హీరోయిజం మాత్రమే కాకుండా బలమైన ఎమోషన్స్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ నటనలోని ఎమోషనల్ డెప్త్‌ను కొత్త కోణంలో చూపించాలనే ప్రయత్నంలో ప్రశాంత్ నీల్ ఉన్నారు.

## అట్లీతో ముగింపు దశలో అల్లు మూవీ
## లోకేశ కనగరాజ్‌తో మరో మూవీకి బన్నీ ప్లాన్



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీతో చేస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌తో దేశవ్యాప్తంగా వార్తల్లో నిలుస్తున్నారు. భారీ బ్జడెట్, అంతర్జాతీయ స్థాయి విజువల్స్, హాలీవుడ్ టెక్నాలజీతో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ ఏడాది దసరా కానుకగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో మేకర్స్ వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. బన్నీ మాస్ ఇమేజ్‌ను పూర్తిగా కొత్త కోణంలో చూపించబోతున్న ఈ కథ, అట్లీ మార్క్ ఎమోషన్‌తో పాటు గ్రాండ్ యాక్షన్‌ను కలబోస్తుందని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా పూర్తయ్యాక అల్లు అర్జున్ తదుపరి అడుగు ఏమిటన్నదే ఇప్పుడు ఇండస్ట్రీలో ప్రధాన చర్చగా మారింది. తాజా సమాచారం ప్రకారం, యూత్‌కి, మాస్‌కి కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ గ్యాంగ్‌స్టర్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో బన్నీ సినిమా దాదాపు ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. అట్లీ మూవీ షూటింగ్ ఆగస్టు నాటికి ముగిస్తే, ఆ వెంటనే లోకేశ్ ప్రాజెక్ట్‌పై బన్నీ ఫోకస్ పెడతారని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించే అవకాశాలున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా, అట్లీ?అల్లు అర్జున్ సినిమా డిజిటల్ హక్కులపై కూడా భారీ చర్చ నడుస్తోంది. ఈ చిత్ర ఓటీటీ రైట్స్ కోసం ప్రముఖ డిజిటల్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ భారీ ఆఫర్ పెట్టినట్లు సమాచారం. ఈ డీల్ విలువ వందల కోట్లలో ఉండొచ్చన్న ప్రచారం ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రిలీజ్‌కు ముందే ఇలాంటి రేంజ్ బిజినెస్ జరగడం బన్నీ మార్కెట్ స్టామినాకు నిదర్శనంగా చెప్పుకుంటున్నారు.మరోవైపు, తన తాజా చిత్రం 'కూలీ'పై వచ్చిన విమర్శలపై దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఇటీవల స్పందించారు. ప్రేక్షకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకున్నానని, ఎక్కడ తడబడ్డామో విశ్లేషించుకున్నానని తెలిపారు. తదుపరి సినిమాల్లో మరింత బలమైన కంటెంట్‌తో ముందుకు వస్తానని స్పష్టం చేశారు. దీంతో అల్లు అర్జున్‌తో ఆయన చేయబోయే సినిమా మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందన్న అంచనాలు మరింత పెరిగాయి. మొత్తానికి అట్లీతో ఒక గ్రాండ్ సైన్స్ ఫిక్షన్ విజన్, లోకేశ్ కనగరాజ్‌తో ఒక రఫ్ అండ్ రియల్ ప్రాజెక్ట్ ఈ రెండు కాంబినేషన్లతో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో మరోసారి సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి

## జన నాయగన్...భగవంత్ కేసరికి కాపీయా?

విజయ్కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'జన నాయగన్' తెలుగులో జన నాయకుడు సంక్రాంతి కానుకగా జనవరి 9న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇప్పుడు దీని విడుదలకు ముందు బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్ వన్‌లోకి వచ్చింది. 'జన నాయగన్' బాలకృష్ణ 'భగవంత్ కేసరి'కి రీమేక్ అంటూ ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఈ రెండు సినిమాల దర్శకులు స్పందించినప్పటికీ వీటికి చెక్ పడలేదు. మరికొన్ని రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పుడు అందరూ 'భగవంత్ కేసరి'ని చూసేస్తున్నారు. దీంతో అమెజాన్ ప్రైమ్‌లో ఉన్న ఆ చిత్రం రెండేళ్ల తర్వాత ఓటీటీలో ట్రెండింగ్‌లో




టాప్1లోకి వచ్చేసింది. ఈ రీమేక్ వార్త ప్రచారం జరుగుతుండడంతో దర్శకుడు హెచ్.వినోద్ ఇటీవల స్పందించారు. 'నేను ఈ విషయాన్ని ధ్రువీకరించను. అలాగే కొట్టిపారేయను. ఇంతకుముందు కూడా మీకు ఈ విషయం చెప్పాను. ఇది దళపతి మూవీ. ఇది రీమేకా..? ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తిపొంది తీశారా? అన్న విషయంపై ప్రేక్షకులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు' అని అన్నారు. అలాగే 'భగవంత్ కేసరి' తెరకెక్కించిన అనిల్ రావిపూడి కూడా ఈ ప్రచారంపై మాట్లాడారు. 'విజయ్‌ను నేను రెండు, మూడుసార్లు కలిశాను. మేము చాలా విషయాలు మాట్లాడుకున్నాం. 'జన నాయకుడు' కథ ఏంటనేది ఆ సినిమా విడుదలైన తర్వాతే మీకు అర్థమవుతుంది' అని చెప్పారు. ఇక విజయ్ చివరి సినిమా కావడంతో దీనిపై అందరిలో ఆసక్తి నెలకొంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా సిద్ధమవుతోన్న ఈ మూవీలో విజయ్ సరసన పూజాహెగ్డే కథానాయికగా కనిపించనున్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456